ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 05, ఆగష్టు 2023
16 పేజీలు





9వ పేజీలో...

## సింగరేణి రెండో దశ 240 మెగావాట్ల సోలార్ ప్లాంట్లకు వచ్చే నెలలో టెండర్లు

- సింగరేణి సీఎండీ శ్రీధర్

# కారు జోరు





కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కారు పార్టీ జోరు పెంచింది. ఊహించని రీతిలో ఐదు స్థానాల్లో తన విజయావకాశాలను మెరుగుపరుచుకుంది. శ్రావణ మాసంలో తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించే యోచనలో ఉన్న బీఆర్ఎస్ అధిష్ఠానం ఇప్పటికే రెండు నెలల వ్యవధిలో రెండు దఫాలుగా స్నాప్ సర్వే నిర్వహించింది. దీంతో నేతల భవితవ్యమంతా ఇప్పటికే అధిష్ఠానం చేతికి చేరింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఖమ్మం, సత్తుపల్లి స్థానాల్లో సునాయాస విజయాన్ని తేల్చిన సర్వే వైరా, ఇల్లందు స్థానాల్లో అభ్యర్థులను మార్చితే విజయావకాశాలు ఉన్నాయని నివేదికలు ఇచ్చినట్లు తెలుస్తోంది. మరో వైపు పినపాకలో రేగా కాంతారావుకు 60శాతం అవకా శాలు ఉండగా అక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా సీతక్క తనయుడు సూర్య బరిలో ఉంటే మాత్రం కాస్త కష్టమేనని తేల్చింది.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

వివరాలు 2 లో..

- నేతల భవితవ్యం తేల్చిన స్నాప్ సర్వే
- అధికార పార్టీ సర్వేలో సిట్టింగులకు అత్తెసరు మార్కులే
- ఖమ్మం, సత్తుపల్లి స్థానాలే పదిలం
- అభ్యర్థులను మార్చితే ఇల్లందు, వైరాలోనూ విజయం
- పినపాకలో కొనసాగుతున్న ప్రతిష్టంభన

# నిర్దేశిత లక్ష్యాల ప్రగతిని సాధించాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

2లో...

ఖమ్మం, ఆగస్టు 4, ప్రభాతవార్త :
ప్రభుత్వం నిర్దేశిత లక్ష్యాల మేరకు అన్ని కార్యక్రమాల్లో ప్రగతిని సాధించాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐడీఓసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపీడీవోలు, తహశీల్దార్‌లు, ఇంజనీరింగ్ అధికారులతో పోడు పట్టాలు, గ్రామ పంచాయతీ భవనాలు, తెలంగాణకు హరితహారం, జీవో 58, 59అమలు, గొర్రెల అభివృద్ధి పథకం, బీసీ బంధు తదితర అంశాలపై కలెక్టర్

# ట్రేడింగ్ మాటున.. దగా..?

- మిల్లర్ చేతికే వేలం బియ్యం
- దమ్మపేట ఆక్షన్‌లో మర్మమేమి

అశ్వారావుపేట/అశ్వారావుపేట రూరల్ : ప్రభాతవార్త
ఈమధ్య దమ్మపేటలో వేలం వేసిన పిడిఎస్ బియ్యం విషయంలో అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. కొందరు రైస్ మిల్లుల యజమానులే ట్రేడర్లను బినామీలుగా పెట్టి, ఆక్షన్‌ని చేజిక్కించుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి సంబంధించిన పూర్వాపరాలిలా ఉన్నాయి. ఏడాది క్రితం అశ్వారావుపేట పోలీస్‌లు దారినపోయే బియ్యాన్ని పట్టుకున్నారు. ఇవి అక్రమంగా తరలిపోతున్నాయనే కారణంగానే వారు దాదాపు పది ట్రక్కులను సీజ్ చేసిన విషయం తెలిసిందే. 100 టన్నులకు పైగా ఉన్న ఈ బియ్యాన్ని 11.07.2023 తదీన దమ్మపేటలో వేలం వేశారు. కొందరు ట్రేడర్లు కిలోకి రూ.10.44 పైసల చొప్పున పాడుకున్నారు. ఐతే ఈ ప్రక్రియలో గోల్‌మాల్ జరిగినట్లు తెలుస్తున్నది. నిజానికి రైస్ మిల్లుల యజమానులు ఈ వేలంలో పాల్గొనడానికి అనర్హులు. ఏదేని ట్రేడింగ్

2 లో..



## దండకారణ్యంలో ఘనంగా అమరవీరుల సంస్మరణ సభ



2లో...

# కారు జోరు

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర శాసన సభ ఎన్నికలకు ముహూర్తం ముంచుకొస్తున్న తరుణంలో అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనకు సిద్ధమవుతోంది. అన్ని పార్టీల కంటే ముందుగానే అభ్యర్థుల జాబితా ప్రకటించే ఉద్దేశ్యంతో రెండు దఫాలుగా స్నాప్ సర్వే నిర్వహించింది. శ్రావణ మాసంలో అభ్యర్థుల జాబితాను విడుదల చేసే ఉద్దేశ్యంలో ఉన్న ఆ పార్టీ అధిష్టానం ఇటీవల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిర్వహించిన సర్వేలో పలువురు సిట్టింగ్‌లకు అత్తెసరు మార్కులే పడినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఖమ్మంలో పువ్వాడ అజయ్‌కుమార్, సత్తుపల్లిలో సండ్ర వెంకటవీరయ్య విజయంపై ఎటువంటి అనుమానాలూ లేనప్పటికీ మిగిలిన ఎనిమిది స్థానాల్లో అధికార పార్టీకి ఎదురు గాలులు వీస్తున్నాయి. వైరా, ఇల్లందు స్థానాల్లో అభ్యర్థులను మార్చితే విజయావకాశాలు ఉన్నాయన్న సర్వే నివేదికలు ఆ పార్టీకి కొంత ఊరటనిస్తున్నాయి. వైరాలో మదన్‌లాల్, ఇల్లందులో గుమ్మడి అనురాధ పేర్లతో కూడా సర్వే జరగగా సిట్టింగ్‌ల కంటే వీరికే విజయావకాశాలు మెండుగా ఉన్నట్లు సర్వే బృందం తేల్చినట్లు తెలుస్తోంది. మరో వైపు పినపాకలో రేగా కాంతారావుకు సానుకూల వాతావరణం ఉన్నప్పటికీ ములుగు ఎమ్మెల్యే సీతక్క తనయుడు సూర్యను కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దింపితే తీవ్రమైన పోటీ తప్పదని సర్వే నివేదికలు స్పష్టం చేశాయి.

ఒక వేళ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు పాయం వెంకటేశ్వర్లు పోటీలో ఉంటే మొత్తంగా ఐదు సీట్లలో కారు జోరు ఉంటుందన్న సర్వే నివేదికల ఇప్పటికే అధిష్టానానికి అందినట్లు సమాచారం. ఏదైమైనప్పటికీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గతంలో ఖమ్మం నుండి పువ్వాడ అజయ్‌కుమార్ మాత్రమే విజయం సాధించగా తాజా సర్వే నివేదికల ప్రకారం ఐదు స్థానాల్లో కారు పార్టీ జోరు అందుకోవడం ఆ పార్టీ శ్రేణులకు ఊరటనిచ్చే అంశంగా చెప్పవచ్చు.

# ట్రేడింగ్ మాటున దగా..?

(మొదటి పేజీ తరువాయి..)

దీంతో మిల్లర్లు కొందరు ఎలాగైనా ఈ సరుకుని చేజిక్కించుకునేందుకు పెద్ద కథే నడిపారట. ఇందాక చెప్పినట్లుగా తమకు అనుకూలంగా ఉన్న ట్రేడర్లను అడ్డుపెట్టుకుని వారిద్వారా ఇంత పెద్దమొత్తంలోని రైస్‌ని దొడ్డిదారిన సొంతం చేసుకున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఇంతకీ దీన్ని వీళ్లేంచేసుకుంటారనే అనుమానం కలుగకమానదు. దానికీ సమాధానం ఉన్నది. ప్రభుత్వం నుంచి మిల్లులకు జారీచేసే "సిఎంఆర్" ని ఆసరాగా చేసుకుని, ఎలాగూ ఎఫ్‌సిఐ కి మిల్లింగ్ రైస్ ఇవ్వాలి కాబట్టి, ఈ కోటా బియ్యాన్ని వాళ్ళ ముఖాన కొట్టేస్తారన్నమాట. ఇది ఈరోజు కొత్తకాదు. ఏటా ఈ చీకటి వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతూనే ఉన్న విషయం బహిరంగ రహస్యం. ఈ క్రమంలోనే దమ్మపే ఆక్షన్ రైస్‌ని కూడా "రీసైక్లింగ్" చేసిపారేస్తారన్నమాట.

**రింగైన వ్యాపారులు :**

ఇదిలా ఉంటే ఆక్షన్ రోజున వ్యాపారులంతా రింగయి ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టినట్లు వేలంరోజే ఆరోపణలు వెల్లువెత్తాయి. వాస్తవానికి ఈ పిడిఎస్ రైస్ వాస్తవ ధర రూ.40 పైమాటే. ఈ ధర చీకటి బజార్లోది. ప్రభుత్వ చౌకధరల దుకాణాల్లోనుంచి, నేరుగా కొన్ని రైస్‌మిల్లులకు అక్రమంగా చేర్చే ఏజంట్లు కూడా ఇంతకన్నా ఎక్కువ ధరలే వసూలు చేస్తారనే విషయం తెలిసిందే. మరి ఇలాంటి పరిస్థితుల్లో దమ్మపేట వేలం బియ్యాన్ని మాత్రం చీప్‌గా కాజేసినట్లే కనిపిస్తున్నది. కిలోకి రూ.10.44 పైసలు మాత్రమే గిట్టుబడి కావడంతో అనుమానాలు పెరిగిపోతున్నాయి. దాదాపు రూ.30 కి పైగా సర్కార్‌కి నష్టం వాటిల్లినట్లే.

**ఇంతదాకా సరుకు లిఫ్ట్ కాలేదు :**

కాగా కొన్ని అనివార్య సాంకేతిక కారణాల వల్ల వేలంద్వారా పొందిన బియ్యాన్ని ఇంతవరకూ దమ్మపేట గోదాం నుంచి లిఫ్ట్ చేయలేదు. అదనపు కలెక్టర్ అనుమతి కోసం ఎదురు చూస్తున్నామని గోదాం ఇంచార్జి చెప్పారు. లేదు లేదు..,ఎవరైతే రవాణాదారులున్నారో..,వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో న్యాయపరమైన ఆటంకాల కారణంగా ఆలస్యమవుతున్నదంటూ మరో నిరాధార వాదనలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా సరుకైతే ఇంకా గోదాం నుంచి బయటకు పోలేదు కాబట్టి, ఇప్పటికైనా జిల్లా సివిల్‌సప్లయిస్ ఉన్నతాధికారులు స్పందించి, అసలు ఈ సరుకుని ఎవరు పాడుకున్నారు ? ట్రేడర్‌కి మిల్లర్‌కి ఏదైనా లింకు ఉన్నదా ? వాస్తవంగా బియ్యాన్ని కోళ్ళఫారాలకు పంపుతున్నారా ? మధ్యలో ఏదేని మిల్లులకు పోతున్నదా ? అనేదానిపై ఓ కన్నేసి ఉంచాలి. లేకపోతే ఎండిపోయి నిస్సారమైన రీసైక్లింక్ రేషన్ బియ్యం మళ్లీ ఎఫ్‌సిఐ ముఖానే కొడతారు.

# నిర్దేశిత లక్ష్యాల ప్రగతిని సాధించాలి...

(మొదటి పేజీ తరువాయి..)



సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో 100శాతం ప్రగతి సాధించాలన్నారు. జిల్లాలో 6509పోడు పట్టా పాస్ బుక్కులు జారి చేసినట్లు ఒకటి కంటే ఎక్కువ ప్యాచెస్ ఉన్న చోట సమస్యలు వస్తున్నట్లు వీటిపై దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా66గ్రామ పంచాయితీ భవనాలు మంజూరు చేయగా, 47చోట్ల పనులు ప్రారంభం అయినట్లు మిగతా చోట్ల సమస్యలు పరిష్కరించి, పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. పంచాయితీ రాజ్ శాఖ ద్వారా చేపట్టిన గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రఘునాథపాలెంలో నిర్మాణంలో ఉన్న స్కూల్ ఆప్ ఎక్స్‌లెన్సీ సింగరేణిలో నిర్మిస్తున్న ఎకలవ్య పాఠశాల భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 32,477లక్షల మొక్కలు నాటుటకు లక్ష్యం కాగా, ఇప్పటికి 14లోల ప్రగతి సాధించినట్లు ఆయన తెలిపారు. మొక్కలు డిస్ట్రిబ్యూషన్ 2రోజులలో మొక్కలు నాటడం నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. జిలల్లాలో బీపీఎల్ కుటుంబాలకు ఇంటి స్థలాల కొరకు 2895ప్లాట్లకు గాను, 3928 దరఖాస్తులు వచ్చినట్లు, ఇప్పటికే 1100లబ్దిదారుల జాబితా అందినట్లు, మిగతా దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి, అర్హుల జాబితా సమర్పించాలన్నారు. జీవో 58, కింద 17000 దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేసి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జీవో 59క్రింద 2వ విడత డిమాండ్ నోటీసులు జారీ చేయాలని, జారీ చేసిన డిమాండ్ వసూళ్ళకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో పెండింగ్ సీఎంఆర్ బియ్యానికి సంబంధించి, మిల్లర్లు త్వరితగతిన ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. గొర్రెల అభివృద్ధి పతకం క్రింద 2వ విడతలో 140యూనిట్లు లబ్దిదారులకు అందజేసినట్లు వచ్చే 14రోజుల్లోగా 520యూనిట్లు పంపిణీకి చర్యలు చేపట్టాలన్నారు. బీసి బంధు కింద వచ్చిన దరఖాస్తుల్లో స్క్రూటిని పిదప అర్హుల జాబితా సమర్పించాలన్నారు. జిల్లాలో సరిపడా యూరియా, ఎరువులు అందుబాలులో ఉన్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు అబిలాష అభినవ్, డి మదుసూదన్ నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్‌సింగ్, జడ్పీ సీఈవో అప్పారావు, డీఆర్డీవో విద్యాచందన, జిల్లా పశుసంవర్ధక అధికారి వేణ/ మనోహర్, జిల్లా వ్యవసయా అధికారిణి విజయనిర్మల, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణీ జి జ్యోతి, ఇఇ పీఆర్ కెవికె శ్రీనివాస్, జీఎం ఇండస్ట్రీస్ అజయ్‌కుమార్, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బోనకల్ నూతన తహశీల్దారుగా పూనమ్ చందర్

## స్వాగతం పలికిన రేషన్ డీలర్ల సంఘం నాయకులు, మండల రేషన్ డీలర్లు

ప్రభాతవార్త, బోనకల్

స్థానిక బోనకల్ మండల తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన పునమ్ చందర్ కు శుక్రవారం మండలంలోని రేషన్ డీలర్ల సంఘం నాయకులు స్వీట్లు తినిపించి స్వాగతాన్ని పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్వేత రెవిన్యూ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ, గుగొలోత్ లక్ష్మణ్, బోనకల్ మండలం అధ్యక్షులు తోట లింగయ్య, సెక్రెటరీ నర్మద, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు బంధం అచ్చయ్య, తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రెటరీ సుంకర రామారావు స్వీట్ తినిపించి ఆహ్వానాన్ని తెలియజేశారు. వివిధ గ్రామాలకు రేషన్ డీలర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన తాసిల్దార్ కు శుభాకాంక్షలు తెలియజేసినారు.

# గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం



ప్రభాతవార్త, బోనకల్

మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో శుక్రవారం గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం, ఆవులు, గేదెలు, దూడలకు నట్టల నివారణ టాబ్లెట్స్ పంపిణీ గ్రామ సర్పంచ్ యం. తిరుపతిరావు చేతుల మీదుగా రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల డాక్టర్ వై. అన్వేష్ పాల్గొని గాలికుంటు వ్యాధి లక్షణాలను, వ్యాధి వలన కలిగే నష్టం గురించి రైతులకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశు వైద్య సిబ్బందిని సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది కే. గోపాల్ రావు లైవ్ స్టాక్ ఆఫీసర్. జి. నాగేంద్ర కుమార్ లైవ్ స్టాక్ అసిస్టెంట్. ఎం.చిన్నయ్య, శ్రీకాంత్, గోపాల్ మిత్రులు నాగేశ్వరావు, అశోక్, ప్రవీణ్, సురేష్, త్రివేణి పాల్గొన్నారు.

# దండకారణ్యంలో ఘనంగా అమరవీరుల సంస్మరణ సభ

ఖమ్మం, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర సరిహద్దు చింతూరు అటవీ ప్రాంతంలో రెండు రోజుల పాటు మావోయిస్టులు అమరవీరుల సంస్మరణ సభను ఘనంగా నిర్వహిించారు. ఈ మేరకు మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్, దక్షిణ్ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి గంగాల్ శుక్రవారం మీడియాకు లేఖను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చినట్లు పేర్కొన్నారు. పార్టీ కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో సభ్యుడు కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్, దూల దాదా స్మారక స్థూపాన్ని ఆనంద్ సహచరిణి పద్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. మణిపూర్‌లో కుకి ఆదివాసీ ప్రజలపై మైదాన ప్రాంత మైతి ప్రజలను రాజ్యాంగ విరుద్ధంగా ఎస్టీ జాబితాలో కలిపి రెండు సామాజిక ప్రజల మధ్య చిచ్చును రగిల్చి క్రిస్టియన్, హిందూ ప్రజల మధ్య తీవ్రమైన మత ఘర్షణలు సృష్టించిన ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంస్థలను కూకటి వేళ్లతో సహా పెకిలించడానికి ప్రజా స్వామికి విప్లవంలో ప్రజలు భాగస్వామ్య కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాకారులు అమరులను తలచుకుంటూ ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.

# నలుగురిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు

చింతకాని ప్రభాతవార్త :

మండల పరిధిలో ఓ బాలిక గర్భం దాల్చటంతో నలుగురిపై పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఓ మండలానికి చెందిన బాలుడు తన బంధువుల ఇంటికి సదురు బాలిక ఒంటరిగా ఉండటాన్ని గమనించి శారీరకంగా లోబర్చుకున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న మరో ముగ్గురు మైనర్లు విషయాన్ని పలువురికి చెప్తామని బయపెట్టి ఆమెను వారు కూడా శారీరకంగా లోబర్చుకున్నారు. ఇటీవల బాలికలో వస్తున్న మార్పులను గమనించిన కుటుంబీకులు ఆమెను ప్రశ్నించడంతో బాలికకు ఎనిమిదో నెల గర్భిణిగా నిర్ధారణకు వచ్చారు. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# ఉరేసుకొని వ్యక్తి బలన్మరణం- కుటుంబ కలహాలే కారణమా

**- ఆలస్యంగా వెలుగుచూసిన వైనం**

*చుంచుపల్లి, ఆగస్టు 4 - ప్రభాతవార్త:*

చుంచుపల్లి మండలం 4 ఇంక్లైన్ పంచాయతీ పరిధిలోని ఉరేసుకొని వ్యక్తి బలవన్మరణం చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... మండలంలోని 4 ఇంక్లైన్ పంచాయతీ పరిధిలోనివాసం ఉంటున్న పంజర్ల వెంకటేష్ (28) గత కొంత కాలం క్రితం వివాహం చేసుకొని అదే ప్రాంతంలో నివాసం ఉంటూ సింగరేణి కాలరీస్ జీఎం కార్ ప్రైవేట్ డ్రైవర్‌గా పనిచేసుకుంటూ భార్యతో జీవనం



సాగిస్తున్నాడు. కొన్ని రోజులుగా భార్యాభర్తల మధ్య చిన్న చిన్న గొడవలు రావడంతో భార్య తల్లిగారింటికి వెళ్లిపోయింది. అపనపటి నుంచి ఆ ఇంట్లో ఒక్కడే ఉంటున్నాడు. మూడు రోజుల నుంచి తలుపులు వేసి ఉండటాన్ని గమనించిన స్థానికులు ఏంటి ఆవరణలోకి వెళ్లి పరిశీలించగా ఇంట్లో కిటికీలోంచి ఒకలాంటి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని తలుపు తీయడానికి ప్రయత్నించినా రాకపోవడంతో తలుపులు పగులగొట్టిలోనికి వెళ్లారు. దుర్గంధమైన వాసనతో ఫ్యాన్‌కు ఉరేసుకొని చనిపోయిన వ్యక్తిని వెంకటేష్‌గా గమనించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానికుల సాయంతో ప్రభుత్వ దవాఖానాకు తరలించారు. బంధువులు, స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తల్లి, కొడుకుల హత్య చేధించిన పోలీసులు

*న-ఆ గ్రామ ఆటో డ్రైవరే నింధితుడు -నింధితుడి నుండి రూ. 40 వేలు, బంగారు గొలుసు స్వాధీనం*

**విలేకరులతో ఏసీపీ రామానుజం**

*సత్తుపల్లి,ఆగస్టు 04,ప్రభాతవార్త:*

అమాయకులైన తల్లి, కొడుకులను అతి కిరాతకంగా పీకలు హత్య చేసిన కేసును ఎట్టకేలకు పోలీసులు చేధించారు. అతిదారుణంగా తల్లీ,కొడుకుని హత్య చేసిన సంఘటన నారాయణపురం గ్రామంలో సంచలనం సృష్టించింది. ఈ హత్యను ఏసీపీ రామానుజం పర్యవేక్షణలో సీఐ జి. మోహన్ బాబు, సిబ్బంది మూడు రోజుల వ్యవధిలోనే హంతకుడిని పట్టుకొని వృద్ధురాలి దగ్గర దోచుకున్న నగదు రూ. 40 వేలు, బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏసీపీ బొజ్జా





రామానుజం, సీఐ మోహన్‌బాబుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హత్య జరిగిన వివరాలను వివరించారు. అదే గ్రామానికి చెందిన దక్షిణపు సునీల్ అలియాస్ మహేష్ 9వ తరగతి చదువుకొని చెడు వ్యవసనాలకు బానిసై అక్రమంగా డబ్బు సంపాదించాలని ఒక ఆటోను ఆద్దెకు తీసుకొని ఇటువంటి కార్యకలాపాలు చేస్తుంటాడు. ఆటో కిరాయికి నడుపుకుంటూ జల్సాలకు బానిసైన మహేష్ డబ్బులు సరిపోక అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలని 2021లోసొంత గ్రామమైన నారాయణపుంరలో ఓ ఇంట్లో హోంథియేటర్‌ను దొంగిలించి పోలీసులకు పట్టుబడి జైలు కూడా చేశారు. ఈ కేసులు ఫెండింగ్‌లో ఉండగానే ఇదే గ్రామంలో మరో రెండు కొట్లాట కేసులో కూడా ఇతని ప్రమేయం ఉందని ఏసీపీ రామానుజం తెలిపారు. జూలై 31వ తేదీన ఆటోలో తిరుగుతుండగా సత్తుపల్లి పాత సెంటర్ దగ్గరలో నారాయణపురం గ్రామానికి చెందిన రాయల తులసమ్మ బియ్యం, సరుకులు పట్టుకొని వెళ్తుండగా ఆటో ఆపి నారాయణపురం కిరాయికి మాట్లాడుకుందని, పాత సెంటర్‌లోని ఓ కిరాణా షాపు వద్ద సరుకులు కొనే క్రమంలో ఆమె వద్ద ఉన్న రూ. 500 నోట్ల కట్టను చూసి ఆ డబ్బులు దొంగిలించాలని నింధితుడు పదకం పన్నాడు. అదే ఆటోలో ఆమెను తీసుకెళ్తే గ్రామస్థులు అనుమానిస్తారని తెలివిగా ఆటో కాకర్లపల్లి రోడ్డు వద్ద ఆమెను దించాడు. తులసమ్మ వేరే ఆటో చూసుకొని ఆ గ్రామం చేరుకుంది. నింధితుడు మహేష్ తులసమ్మ సమీపంలో ఉండటం వల్ల రాత్రి 1. గంట సమయంలో మహేష్ గడ్డి కోసే కొడవలిని తీసుకొని ఒక పథకం ప్రకారం ఎవరూ అడ్డు వచ్చినా సరే ఆ కొడవలితో హత్య చేద్దామని నిర్దారించుకొని వెళ్లాడు. ఇంటి వద్దకు వెళ్లగానే తలుపులు తెరచివుండటంతో లోనికి ప్రవేశించి పెట్టెలో ఉన్న డబ్బును తీశాడు. ఈ చప్పుడుకు తులసమ్మ లేచి కేకలు పెట్టడంతో పక్కనే కొడుకు లేశాడు. పథకం ప్రకారం చంపుదామని వెళ్లిన మహేష్‌ను చంపవద్దు డబ్బులు పట్టుకెళ్లని వేడుకున్నా వారిద్దరినీ బొక్క బోర్లా పడేసి కొడవలితో పీకలు కోసి చచ్చిపోయారని నిర్దారించుకొని ఇంటికి చేరుకున్నాడు. ఈ సంఘటన ఎవరికి తెలియకూడదని రక్తపు మరకులు పడిన బట్టలను సైతం ఇంటి దగ్గర నీళ్లతో కడిగి శుభ్రం చేసుకొని ఏమీ తెలియనివాడిలా ఉంటున్నాడు. దోచుకున్న రూ. 40 వేలలో తాకట్టులో ఉన్న సెల్‌ను రూ.3500 చెల్లించి విడిపించుకొని మిగతా డబ్బును రూ 36 వేలు తన ఎ కౌంట్‌లో జమ చేసుకోవడానికి సత్తుపల్లి వచ్చాడు. హత్య చేసిన కొడవళ్లను, మకలు పడిన బట్టలనుబేతిపల్లి చెరువులో వేసి వస్తున్నాడు. పోలీసులు శుక్రవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా, పోలీసులను చూసి మహేష్ పారిపోతుండగా పట్టుకోగా విచారించగా తులసమ్మ దగ్గర తీసుకున్న గనదు, బంగారు గొలుసును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని మహేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. నింధితుడు వద్ద నుండి హత్యకు వాడిన కొడవళ్ల, ఆటో ఏపి 20టిసి 2302 స్వాధీనం చేసుకొని నింధితుడిని కోర్టుకు హాజరు పరిచి రిమాండ్‌కు పంపినట్లు ఏపీపీ రామానుజం, సీఐ మోహన్ బాబులు తెలిపారు. కేసును చాకచక్యంగా చేధించిన ఖమ్మం ఎస్పీ విష్ణు ఎస్. వారియర్, కల్లూరు ఏసిపి రామానుజంను మరియు సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సత్తుపల్లి రూరల్ సిఐ అనూఖ్ డివిజన్‌లోని పలువురు పోలీసు సిబ్బంది కేసును త్వరగా ఛేదించేందుకు తీవ్ర కృషి చేశారని వారిని అభినందించారు.

## రైతుభీమా పథకానికి నేడే చివరి అవకాశం

*మరిపెడ, ఆగస్టు04, ప్రభాతవార్త*

పట్టాదారు పాసుపుస్తకం 18.06.2023లోపు వచ్చిన రైతులు రైతుభీమాకు ధరఖాస్తు చేసుకొనుటకు నేడు 05.08.2023 చివరి అవకాశం అని మండల వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్ రైతులను కోరారు. శుక్రవారం వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఆయన మాటా ్లడుతూ.. 18నుండి 59సంవత్సరాల లోపు వయసు గల రైతులు ధరఖాస్తు పారం, పట్టాదారు పాసుపుస్తకం, రైతు ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు జీరాక్స్‌లతో సంబందిత వ్యవసాయ అధికారి కార్యాలయంలో స్వయంగా సంప్రదించాలని తెలిపారు.

## జర్నలిస్టు కుటుంబానికి ఎంపి కవిత పరామర్శ

*బయ్యారం, ఆగస్టు04, ప్రభాతవార్త*

ఇటీవల అనారోగ్యంతో మరణించిన జర్నలిస్టు మద్దినేని వీరన్న కుటుంబాన్ని బయ్యారంలో శుక్రవారం ఎంపి మాలోతు కవిత పరామర్శించి ధైర్యం చెప్పారు. మంచి జర్నలిస్టును కోల్పోవడం భాధాకరమన్నారు. క్రీడల్లోనూ భాగా రాణించే వాడన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఆమె వెంట బయ్యారం ఉపసర్పంచ్ వీరబోయిన కవిత, నాయకులు పర్కాల శ్రీనివాస్, వెంకన్న, మహబూబ్‌పాషా, ప్రవీణ్‌నాయక్, రాంమూర్తి, బాబా ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## నూతన తహశీల్దార్‌గా జగదీశ్వర ప్రసాద్

*అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 04, ప్రభాతవార్త*



నూతన తహశీల్దార్‌గా డి.జగదీశ్వర ప్రసాద్ శుక్రవారం బాద్యతలు స్వీకరించారు. వైరా తహశీల్దార్‌గావిధులు నిర్వహిస్తున్న తాను బదిలీపై ఇక్కడకు రావటం జరిగిందని, ఆలయాలకు నిలయమైన అన్నపురెడ్డిపల్లి రావటం సంతోషంగా ఉందని అన్నారు. ఇక్కడ విధులు నిర్వహించే తహశీల్దార్ యమ్. భద్రకాళి మహబూబాబాద్ జిల్లా బయ్యారానికి బదిలీ అయ్యారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

## ఎఎన్‌ఎంల ముందస్తు అరెస్టులు



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త:*

సెకెండ్ ఎఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ అసెంబ్లీని ముట్టడికి వెళ్తున్న మండలంలోని ఎఎన్‌ఎంలను స్థానిక పోలీస్‌లు శుక్రవారం ముందస్తు అరెస్టులు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎఎన్‌ఎంలను అదుపులోకి తీసుకొని నలుగురిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎఎన్‌ఎంలు మాట్లాడుతూ గత 15 ఏళ్ళుగా కాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్న ఎఎన్‌ఎంల అందరిని పర్మినెంట్ చేయాలని ఇతర డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. తమ డిమాండ్‌ల సాధనకై హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడికి వెళ్ళకుండా అడ్డుకోవడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో శాంతికుమారి, కె రేవతి, పి స్వరూప, అరుణ, బాలమ్మ, చిన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో నిందితులకు సంవత్సరం జైలు శిక్ష

*పెనుబల్లి, ఆగస్టు 04, ప్రభాతవార్త*

గంజాయి కేసులో నిందితులకు ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె. ఉమాదేవి తీర్పు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి.. 2017వ సంవత్సరం ఆగస్టు నెల 6వ తేదీన వియం. బంజర్ పోలీస్‌లు రాత్రి సమయంలో సత్తుపల్లి వైపు తనిఖీ చేస్తుండగా మండల పరిధిలోని లంకపల్లి గ్రామానికి చెందిన నీలాల రాంప్రసాద్, బోయిన వెంకట రమణ, బొమ్మకంటి సత్యం, వి. దుర్గ అనే వ్యక్తులు అనుమానస్పదంగా ఉండటంతో వారిని తనిఖీ చేయగా వారి దగ్గర 2 కేజీల గంజాయిని పోలీస్‌లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా అట్టి కేసును విచారించిన న్యాయమూర్తి నిందితులపై నేరం ఋజువు కావడంతో వారికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. అయితే ఆ నలుగురు వ్యక్తులలో వి. దుర్గ మృతిచెందింది. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొత్తా వెంకటేశ్వర్లు, హరేందర్‌రెడ్డిలు వాదించగా, కోర్టు కానిస్టేబుల్ బి. సైదులు, లైజన్ ఆఫీసర్ కె. మోహన్‌రావు, హోంగార్డు అయూబ్‌లు సహకరించారు.

## గేదెలు తప్పిపోయినట్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

*పెనుబల్లి, ఆగస్టు 04, ప్రభాతవార్త*

మండల పరిధిలోని తాళ్ళపెంట గ్రామానికి చెందిన ఒక గేదె, ఒక దూడ, యేసు సైదులుకు చెందిన ఒక గేదె జులై నెల 25వ తేదీన మేత కోసం వదలగా తిరిగి ఆ రోజు నుండి ఇంటికి రాలేదని, ఎంత వెతికినా ఆచూకి దొరకలేదని శుక్రవారం బానోతు నాగేశ్వరరావు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సైదులుకు చెందిన గేదె విలువ సుమారు రూ. 50,000లు ఉండగా, బానోతు నాగేశ్వరరావుకు చెందిన గేదె, దూడ విలువ సుమారు రూ. 55 వేలు ఉంటాయని బాధిత రైతులు తెలిపారు.




## విహారయాత్ర ప్రియులకు శుభవార్త !

### -విజ్ఞాన విహార యాత్రలకై ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*




భద్రాచలం మరియు చుటుపక్కల ఉన్న విద్యార్థులకు, ఉద్యోగస్తులకు, ప్రజానీకానికి వీకెండ్‌లో విహార యాత్రలకు జగ్ధల్పూర్ దగ్గర ఉన్న అందమైన జలపాతాలు చిత్రకూట్ జలపాతాలు (ఇండియన్ నయాగరా), తీరద్‌గడ్ జలపాతాలు తిలకించుట కొరకు, మారేడుమిల్లి అందాలు అందాలు, డొంకరాయి పుష్ప బ్రిడ్జి, మోతుగూడెం హైడల్ ప్రాజెక్టు చూడాలనుకుంటే భద్రాచలం డిపో నుండి తక్కువ ధరలకే బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్టీసీ డిపో మేనేజర్ భద్రాచలం శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వివరాలకు ఎం.వీరవెంకన్న విలేజ్ బస్సు ఆఫీసర్ సెల్ నెంబర్ : 9553990399ను సంప్రదించాలని సూచించారు.

## డ్రమ్ సీడర్‌ల వినియోగంతో రైతులకు లబ్ధి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*




నారుపోసి పెంచి నాట్లు వేసే విధానానికి స్వస్తి పలికి డ్రమ్ సీడర్‌ల ద్వారా వరి విత్తనాలను విత్తే పద్ధతి వల్ల రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని ఏఈవో బాలాజీ అన్నారు. ఐటీసీ ఎమ్మెక్కే బంగారు భవిష్యత్తు, సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో డ్రమ్ సీడర్‌ల ద్వారా వరి విత్తనాలను విత్తే పద్ధతిపై రైతులకు అవగాహన కల్పించారు. లక్ష్మీనగరం గ్రామానికి చెందిన మద్దుకూరి వేణు, ఎం.డీ.జానిపాషా, డ్రమ్ షీడర్‌ల ద్వారా చెరో 5 ఎకరాలు వరి పొలంలో వరి విత్తనాలను డ్రమ్ సీడర్‌ల ద్వారా నాటారు. ఈ సందర్భంగా ఏఈవో బాలాజీ మాట్లాడుతూ ... విత్తన రకాన్ని బట్టి ఎకరాకు 8 నుండి 12 కేజీల వరకు వరి విత్తనాలు సరిపోతాయని, ఈ విధానం వలన 25 శాతం వరకు నీరు ఆదా అవుతుందని, రైతులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని, కూలీ ఖర్చులు ఆదా అవుతాయని ఆయన తెలిపారు. రైతులను ప్రోత్సహిస్తున్న ఐటీసీ ఎంఎస్‌కే బంగారు భవిష్యత్తు, సొసైటీ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌జీఎస్ బీసీఐపీవో ప్రవీణ్, దుమ్ముగూడెం మండల సీవో తిరుపతిరావు, కణితి రాముడు, తెల్లం హరి, మద్దుకూరి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రేగుబల్లి గ్రామంలో వైద్యశిభిరం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని రేగుబల్లి గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. డా.నాగరాజు, డా.బాబురావు, డా.వినీత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్యశిభిరంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. కండ్ల కలకలు, డెంగ్యూ జ్వరాలు, మలేరియా తదితర వ్యాధులకు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ జెట్టి రామకృష్ణ, తోటమళ్ళ సంగీతరావు, బియ్యన జయరాజు, వెంకటేశ్వర్లు, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముస్లీం మైనార్టీలను రుణాల పేరుతో మోసం చేస్తున్న ప్రభుత్వం

### -కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహ్మద్‌ఖాన్

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పదేళ్ళలో గుర్తుకురాని ముస్లీం, మైనార్టీలు త్వరలో ఎన్నికలు సమీపిస్తున్నాయని ముస్లీం మైనార్టీల ఓట్లను దండుకునే ప్రయత్నంలో భాగంగానే లోన్‌ల హడావుడి చేస్తున్నారని, ముస్లీంలకు జీవో నెం.78 పేరుతో మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహ్మద్‌ఖాన్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి కేసిఆర్ జీవోలో స్పష్టంగా పాయింట్ నెంబర్ 2 గైడ్ లోన్స్‌లో చెప్తున్నారని, ఫస్ట్ అప్లికేషన్స్ ఉట్టి క్రిష్టియన్ మైనార్టీలకే మరి ముస్లీంల 2,16ఏల పెండింగ్ అప్లికేషన్స్ ఉన్నాయని, మరి అందరికి ఇస్తున్నారా ఎలాంటి స్పష్టల తేదని, ఎన్ని రోజుల్లో ఇస్తారనే స్పష్టత లేదని, ఎంత ఇస్తారని, మరి పాత అప్లికేషన్‌లను రద్దు చేస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్ర మైనార్టీ మినిష్టర్ కొప్పుల ఈశ్వర్ ఎక్కడ ఉన్నారని, ముందుకు రావాలని పూర్తి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని, రుణాలు ఇస్తామని ఉట్టి కల్లిబొల్లి మాటలు చెప్తే మీ మాటలను నమ్మి ముస్లీంలు అయోమయంగా ఏం చేయాలో అర్థం కాక మీ సేవలలో ఆన్‌లైన్‌లలో అప్లై చేసుకోవడానికి, జిల్లా మైనార్టీ అధికారులను కలవటానికి మొదలగు వాటికై ఒక్కొక్కళ్ళు రూ.1000 నుండి రూ.1500ల చొప్పున ఖర్చు చేసుకుంటున్నారని అన్నారు. ముస్లీంలకు తెలియజేసేది ఏమిటంటే జీవో పాత అప్లికేషన్ పెట్టుకున్నా వారికే రుణాలు మంజూరు చేస్తాం అంటున్నారు కానీ ..ఇంత చేస్తాము .. అంత చేస్తాము ..అనేది స్పష్టత లేదని, జిల్లా మైనార్టీ అధికారులు స్పష్టంగా తెలియపరచాలని అన్నారు. ఈ జీవో ప్రకారం ఎంతమంది ముస్లీంకలు సబ్సీడీ రుణాలు ఇస్తారు అనేది స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్, పట్టణ ప్రధాన కార్యదర్శి బాబాజీ, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు స్టే విధించడం పట్ల కాంగ్రెస్ నాయకుల హర్షం

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుల రాహూల్‌గాంధీపై మోడీ ఇంటిపేరుతో చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో సూరత్ హై కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షపై సుప్రీంకోర్టు స్టే విధించడం పట్ల భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వీట్లు పంచుకుని బాణాసంచా కాల్చి సందడి చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ మాట్లాడుతూ .. రాహుల్‌గాంధీపై అప్రజాస్వామికంగా, రాజ్యాంగ విరుద్ధంగా అనైతికంగా కేసులు పెట్టిన బిజేపీ నాయకులకు ఇది చెంపదెబ్బ లాంటిదని, సుప్రీం కోర్టు స్టే విధించడం దేశ ప్రజల విజయమని, పార్లమెంట్ వేదికగా దేశ ప్రజల సమస్యలపై పోరాడేందుకు కాంగ్రెస్ పార్టీ రాహూల్‌గాంధీ సిద్ధమవుతున్నారని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాసరెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు, బలుసు నాగ సతీష్, బంధం శ్రీనివాస్‌గౌడ్, రేపూరి జయరాజు, సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు చింతిరేల సుధీర్, ఎడారి ప్రదీప్, రాగం సుధాకర్, మాగపూ రాజు, నిట్ట రాజు, కొనాల జయరాజు, మహిళ కాంగ్రెస్ నాయకులు వసంతాల రాజేశ్వరి, పందాల సరిత, ఒంపోలు దేవకి, తుమ్మల రాణి, పుట్ట జానకిరాణి, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై రాజ్‌కుమార్‌ను కలిసిన బీసీ సంఘం నాయకులు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ నూతన ఎస్సై రాజ్‌కుమార్‌ను శుక్రవారం తెలంగాణ బీసీ సంఘం జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గోదావరి ఉగ్రరూపం దాల్చిన సమయంలో ప్రాణనష్టం జరగకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి బాధ్యతగా పనిచేసిన ఎస్సై రాజ్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు, ఉపాధ్యక్షులు మెండే చంద్రశేఖర్, కార్యదర్శి బెజ్జంకి కనకాచారి, జిల్లా నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షులు దాసరి సాంబ, మండల నాయకులు ఆముదాల వెంకన్న, పాల్గొన్నారు.



## సుప్రీం కోర్టు తీర్పు ఒక చారిత్రక ఘట్టం: నల్లపు దుర్గాప్రసాద్

*చర్ల ప్రభాతవార్త:*



రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్షపై సుప్రీం కోర్టు స్టే విధించడంపై భద్రాచలం నియోజకవర్గ ఎల్డిఎం కోఆర్డినేటర్, టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. అన్యాయంపై న్యాయమే గెలిచిందని, ఈ తీర్పు న్యాయవ్యవస్థపై నమ్మకాన్ని మరింతగా పెంచిందన్నారు. న్యాయమైన తీర్పు ఇచ్చినందుకు గౌరవ సర్వోన్నత న్యాయస్థానానికి ధన్యవాదాలు తెలుపుతూ సత్యమేవ జయతే అని పేర్కొన్నారు. సోమవారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో రాహుల్ గాంధీ పాల్గొంటారని భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లో ఈ కేసు ఫైల్ అయిన వెంటనే ఆగమేగాల మీద రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేసే తీర్పు వచ్చిందన్నారు. తీర్పు వచ్చిన 24 గంటలలోపే పార్లమెంటరీ వ్యవస్థ దానికి సంబంధించిన అధికారులు సమయం ఇవ్వకుండా అనర్హత వేటు వేయడం అత్యంత హేయమైన చర్య అని ఆయన వ్యాఖ్యనించారు. సుప్రీం కోర్టు తీర్పు ఒక చారిత్రక ఘట్టమని, అంతిమంగా సత్యమే గెలుస్తుందని సుప్రీం తీర్పు రుజువు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి ఈ తీర్పు చెంపపెట్టు అన్నారు. రాహులన గాంధీ సభ్యత్వాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నామని వ్యాఖ్యానించారు.

## పేదవారికి సొంతింటి కళ కలగానే మిగిలిపోయింది -ఎంఎంఎస్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



స్థానిక భగవాన్‌దాస్ కాలనీ నందు మహాజన మహిళా సమైక్య (ఎంఎంఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశం ఎంఎంఎస్ మండల కో కన్వీనర్ చిప్పనపల్లి సమత అధ్యక్షతన జరిగగా ఎంఎంఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మేకల లత మాట్లాడుతూ.. పేదవాళ్ళకు సొంతింటి కళ కలగానే మిగిలిపోయిందని అన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు వలన నిజమైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు నేరుగా అందడం లేదని, పేదలకు ప్రజా సంక్షేమ పథకాలు నేరుగా అందాలంటే ప్రతి కాలనీలో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎన్నిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య నియోజకవర్గ నాయకులు తెల్లం సమ్మక్క, ఇల్లెందుల లత, మండల నాయకులు సమత, నిర్మలమ్మ, బోనోతి పార్వతి, ఎస్‌కె.రహీమ, మిరియాల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.




# సీఎంఆర్ రైస్ డెలీవరీ అయ్యే చర్యలు తీసుకోవాలి

## - మిల్లర్లు ఎఫ్‌సీఐ అధికారులతో సమన్వయం చేసుకోవాలి....- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

*ఖమ్మం, ఆగస్టు 4, ప్రభాతవార్త :*

జిల్లాలో మిల్లర్లు ఎఫ్‌సిఐ అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన సీఎంఆర్ రైస్ డెలీవరీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐడీఓసీ సమావేశ మందిరంలో సీఎంఆర్ రైస్ డెలివరీపై అదికారులు, రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి లక్ష్యం మేరకు సీఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని అన్నారు. ఖరీఫ్, రబీ 2022-21 పంటకు సంబంధించి పెండింగ్ ఉన్న సీఎంఆర్ రైస్





డెలివరీ దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. 2022-23 ఖరీఫన రైస్ డెలివరి సంబందించి 60.1శాతం, రభీకి సంబంధించి 1.3శాతం డెలివరి జరిగిందని ఆయన తెలిపారు. రైస్ మిల్లర్లు నిబందనల మేరకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైస్ డెలివరీ చేయాలని ఆయన అన్నారు. ఎఫ్‌సిఐ గోదాం స్పెస్ చూపించాలని, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అదికారిణి పద్మజ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సోములు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్ ఏఎన్ఎంలను అదుపులోకి తీసుకున్న పోలీసులు



*కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త:*

కామేపల్లి పోలీసులు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ సారథ్యంలో సెకండ్ ఏఎన్ఎంలను శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వం తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి సెకండ్ ఎఎన్ఎంలు పిలుపునివ్వడంతో ముందస్తుగా వారిని అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్ళకుండా అడ్డుకున్నారు. పోలీసులు అదుపులోకి తీసుకొని అనంతరం విడుదల చేసిన వారిలో సెకండ్ ఏఎన్ఎంలు బి.సునీత, సిహెచ్.గురవమ్మ, కె.హేమలత, బి.నవత, పి.ఉష, ఎస్.నాగేంద్రమ్మ, కె.గీతాబాయి, ఎల్.చిన్ను, ఎం.నాగమణి, మీనా, వసుంధర, ఎస్.రూపమ్మ తదితరులు ఉన్నారు.

# పాము కాటుకు వ్యక్తి మృతి



*సత్తుపల్లి, ఆగస్టు 04,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని తుమ్మూరు గ్రామానికి చెందిన వేల్పుల ప్రసాద్ పొలంలో పనులు చేస్తుండగా శుక్రవారం పాము కాటుకు గురయ్యారు. కుటుంబ సభ్యులు హాస్పిటల్‌కు తరలించి వైద్యం చేయిస్తుండగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు కొండూరు సుధాకర్ , గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావులు ప్రసాద్ స్వగ్రామం తుమ్మూరుకు వెళ్లి ఆయన పార్ధీవ దేహానికి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండూరుతోపాటు కాంగ్రెస్ నాయకులు దూదిపాల రాంబాబు, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, గాదిరెడ్డి సుబ్బారెడ్డి,ధరవాత్ నాగరాజు, మాజీ ఎంపిటీసీ నాగేశ్వరరావు, దేవరపల్లి సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## విద్యారంగంపై సవతితల్లి ప్రేమను చూపిస్తున్న ప్రభుత్వం

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు04, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రానికి దశాబ్ధి ఉత్సవాలమీద ఉన్న ప్రేమ విద్యారంగంపై లేదని, విద్యారంగంపై సవతితల్లి ప్రేమను కురిపిస్తుందని పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు రాజేష్, బానోత్ దేవేందర్‌లు విమర్శించారు.

# ఆర్లపెంట గ్రామంలో వైద్యశిబిరం



*దమ్మపేట ఏజెన్సీ,ఆగస్టు 04, ప్రభాతవార్త:*

దమ్మపేట మండలం, పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆర్లపెంట గ్రామంలో డాక్టర్ దివాకర్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల దృష్ట్యా శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు డా.క్టర్ దివాకర్ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. నీరు నిల్వ ఉన్న వద్ద యాంటి ల్వారా చేయించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ కోటేశ్వరి, హెచ్ఎస్ లక్ష్మమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసీ నేతను సన్మానించిన డాక్టర్ మట్టా



*సత్తుపల్లి, ఆగస్టు 04,ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు నరుకుళ్ల అప్పారావును ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఐఎన్‌టియూసీ సింగరేణి కొత్తగూడెం ఏరియా కార్యదర్శిగా నియమించినందుకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్; రాగమయి, ఖమ్మం జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు నారాయణవరపు శ్రీనివాస్‌లు సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆప్పారావును సన్మానించారు. ఈయనతో పాటు కొనిజర్ల సర్పంచ్ సూరంపల్లి రామారావును కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ ఎల్‌డిఎంగా నియమించినందుకు ఈయనను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, ఎన్‌సిసి అధ్యక్షుడు అలవాల కరుణాకర్, కిష్టారం, లంకపల్లి ఉప సర్పంచ్‌లు కొలిపినేని ధనుంజయ్, సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు మొలిశెట్టి సాంబశివరావు, కమల్‌పాషా, చెన్నారావు, భరత్ పాల్గొన్నారు.

# రెండు రోజుల గణిత శిక్షణ శిబిరం

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు04, ప్రభాతవార్త*

ఎఫ్ఎల్ఎన్ మండలస్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఏకశిల ఎంజెల్స్ పాఠశాలలో రెండురోజుల పాటు గణిత శిక్షణ శిభిరాన్ని నిర్వహించారు. శుక్రవారం శిభిరాన్ని ఉద్దేశించి ఎఫ్ఎల్ఎన్ కోర్స్ డైరెక్టర్ పుల్‌చంద్ మాట్లాడుతూ.. రెండురోజుల శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలన్నింటిని పాఠశాలకు వెళ్లిన తర్వాత ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులకు అర్ధవంతంగా బోధన సాగించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

# మిషన్ ఇంద్రధనుస్సును పకడ్బందీగా చేపట్టాలి

*ఖమ్మం, ఆగస్టు 4, ప్రభాతవార్త :*

మిషన్ ఇంద్రదనుస్సు సూక్ష్మ ప్రణాళిక కార్యాచరణను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం పేర్కొన్నారు. ఐడీఓసీలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో మిషన్ ఇంద్రదనస్సు కార్యక్రమ అమలుపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాతాశిశు సంరక్షణలో భాగంగా ప్రాణాంతక వ్యాధుల నుండి గర్భిణీలు, చిన్నారులను కాపాడేందుకు టీకాలు వేసి కార్యచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 0-5 సంవత్సరాల పిల్లలు 11480 మంది ఉన్నట్లు ఆయన అన్నారు. పట్టణ ప్రాంతాల్లో 285, గ్రామీణ ప్రాంతాల్లో 1432 మొత్తంగా 1717 మంది డ్రాప్ అవుట్ పిల్లలు, గర్భినీలు ఉన్నట్లు ఆయన తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో 61, గ్రామీణ ప్రాంతాల్లో 476 సెషన్స్ చేపట్టి, మిషన్ ఇంద్రదనస్సు అమలు చేయనున్నట్లు ఆయన అన్నారు. లక్ష్యం మేరకు ప్రతి ఒక్కటి టీకాలు అందేట్లు చర్యలు తీసుకోవాలని సంచార జాతులు, పరిశ్రమల్లో పనిచేసి వలన కార్మికులకు టీకాలు వేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మీసెల్స్, రూబెల్లాను దేశం నుండి పారద్రోలడానికి రోడ్ మ్యాప్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా॥ బి మాలతి, జడ్పీ సీఈవో అప్పారావు జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి జ్యోతి, ప్రాజెక్టు అధికారులు డా॥ ప్రమీల, డా॥ సైదులు, సర్వేలెన్స్ వైద్యాధికారి డా॥ ప్రశాంత్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ ముజాహుద్ కలిసిన టీడీపీ నేతలు



*దమ్మపేట ఏజెన్సీ,ఆగస్టు 04, ప్రభాతవార్త:*

దమ్మపేట తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ముజాహుద్‌ను తెలుగుదేశంపార్టీ నాయకులు శుక్రవారం మర్యాధపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అలాగే 1458/1, 273/1 , 884/1 నెంబర్‌లలో గల సర్వే భూములకు పట్టా పాస్ పుస్తకాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని, పామాయిల్ తోటకు డ్రిప్ తెచ్చుకోవాలని,బ్యాంకు రుణాలు తీసుకోవాలన్నా, రైతులకు దళిత బంధు పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నా పట్టా హక్కు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పైన తెలిపిన సర్వే భూములకు పట్టా హక్కులు కల్పించి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట తెలుగుదేశం పార్టీ నాయుకలు కట్రం స్వామి దొర, అశ్వారావుపేట, దమ్మపేట మండల అధ్యక్షుడు ఎండి. వలీపాషా,నార్లపాటి శ్రీనివాసరావు, గడ్డిపాటి సత్యం, నాయుడు వీరస్వామి, కట్ట ఎర్రప్ప, వెంకటేశ్వరారవు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ కార్మికులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

*కామేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :*

కామేపల్లి పోలీసులు గ్రామ పంచాయితీ కార్మికులను ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ సారథ్యంలో ముందస్తుగా శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వం వేతనాలను పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని గత నెల రోజులుగా కార్మికులు నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్నారు. సమ్మె నిర్వహిస్తున్నప్పటికి ప్రభుత్వం స్పందించకపోవడంతో అసెంబ్లీ ముట్టడికి రాష్ట్ర,జిల్లా కమిటీలు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలోనే ముందస్తుగా కార్మికులను పోలీసులు అదుపులో తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా అడ్డుకున్నారు. అనంతరం వారిని విడుదల చేశారు. పోలీసులలు అదుపులోకి తీసుకున్న వారిలో గ్రామపంచాయితీ కార్మికులు వపన్, కార్తీక్, భరత్, దీపక్, రాములు, నరేష్, తదితరులు ఉన్నారు.




# యానంబైలు బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*పాల్వంచ, ఆగస్టు 4 - (ప్రభాతవార్త):*

మండలంలోని రాజాపురం, యానంబైలు గ్రామాల మధ్య న హై లెవల్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి పాత బ్రిడ్జిపై నిరసన తెలిపారు. గత రెండు సంవత్సరాల కిందట సుమారు రూ.9కోట్ల వ్యయంతో యానంబైలు బ్రిడ్జి నిర్మాణం చేపట్టి కాంట్రాక్టర్ నిర్లక్షయం వల్ల రెండేళ్లుగా బ్రిడ్జి నిర్మాణం ఇంకా పూరిఎత కాలేదని, అధికారుల పర్యవేక్షణ లోపంతో బ్రిడ్జి నిర్మాణం ముందుకు సాగడం లేదని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఈ రహదారి గుండా



నీరు ప్రవహించడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు రాకపోకలు బంద్ అయ్యాయని, వెంటనే హైలెవల్ బ్రిడ్జిని పూర్తి చేసి ప్రారంభించాలని కోరారు. నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, బ్లాక్‌లిస్టులో పెట్టాలని అన్నారు. జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, సాయి, దోశెట్టి రాజు, రావుల వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్, కేటీఆర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం

*కొత్తగూడెం, ఆగస్టు 4 - (ప్రభాతవార్త):*



జర్నలిస్టుల సంక్షేమం కోసం రెండు దశాబ్దాలకు పైగా పనిచేస్తున్న టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) రాష్ట్ర కార్యాలయానికి (తెలంగాణ జర్నలిస్టు భవన్)కు స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిన నేపథ్యంలో స్థల కేటాయింపు జరపడానికి ప్రధాన కారణమైన సీఎం కేసీఆర్, మున్సిపల్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, మన యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ గార్ల చిత్రపటాలకు టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి షఫీ మహ్మద్ అధ్యక్షతన జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో ఈ పాలాభిషేకం జరిగింది. ఈ సందర్భంగా కల్లోజి మాట్లాడుతూ... జిల్లా కార్యవర్గం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ ఉప్పల్ బగాయత్‌లో యూనియన్ భవనం కోసం 2 వేల గజాల స్థలంను కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టెంజు అధ్యక్షుడు వట్టికొండ రవి, రాష్ట్ర ఐజేయూ సభ్యులు చంద్ర నరసింహారావు, యూనియన్ బాధ్యులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

*పాల్వంచ, ఆగస్టు 4 - (ప్రభాతవార్త):*



పాల్వంచ ఐసీడీఎస్ ప్రాజెక్టు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా వెంగళరావు నగర్ సెక్టార్ పరిధిలోని బొల్లోరిగూడెం ఏరియాలో ర్యాలీ నిర్వహించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు తాగించాలని, బిడ్డ పుట్టగానే వచ్చే ముర్రుపాలు బిడ్డ నూరేండ్ల జీవితానికి ఇమ్యూనిటీ బూస్టర్ల ఉపయోగపడతాయని, గ్రామంలోని తల్లులకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. డాక్టర్ ప్రతాప్, ఏఎన్ఎం సీతాదేవి, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, వెంకటరమణ, రజియా, దుర్గ, సులోచన, కళావతి, ఆయాలు పాల్గొన్నారు.

## దంతెలబోరలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

*పాల్వంచ, ఆగస్టు 4 - (ప్రభాతవార్త):*

ఎన్నికల వాగ్దానాలను నెరవేరుస్తున్న మాట తప్పని, మడమతిప్పని నాయకుడు సీఎం కేసీఆర్ అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల రుణమాఫీని ప్రకటించడాన్ని హర్షిస్తూ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో పలుకార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మండల పరిధిలోని దంతెలబోర గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ఎంపీటీసీ పోలెబోయిన వీర్రాజు ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, వనమా ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల శ్రీరాంమూర్తి, సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, చౌగాని పాపారావు, బర్ల వెంకటరమణ, సర్పంచ్ బానోత్ రాజ్యా, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## మద్యం దుకాణాల కేటాయింపు నోటిఫికేషన్ విడుదల

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 4 - (ప్రభాతవార్త):*



2023-25 సంవత్సరానికి సంబంధించి జిల్లా నూతన మద్యం దుకాణాల కేటాయింపునకు సంబంధించిన నోటిఫికేసన్‌ను జిల్లా ఆబ్కారీ కార్యాలయంలో జిల్లా ఆబ్కారీ అధికారి జానయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం 88 మద్యం దుకాణాలకు గాను 44 మదనయం దుకాణాలు ఏజెన్సీ ఎస్టీ,ఎస్టీలకు గౌడ కులానికి 6, ఎస్సీలకు 7, జనరల్ కేటగిరి కింద 31 రిజర్వేషన్ చేయడం జరిగిందని అన్నారు. ధరఖాస్తులు ఈ నెల 4వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా ఆబ్కారీ కార్యాలయం బాబుక్యాంప్‌లో స్వీకరించడం జరుగుతుందని అన్నారు. 18వ తేదీ వరకు క్యూలైన్‌లో ఉన్న వారందరి ధరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. ధరఖాస్తు దారులు రూ.2 లక్షలు డీడీ రూపంలో కానీ, ఛలాన్ రూపంలో కానీ జిల్లా ఆబ్కారీ శాఖ పేరు మీద తీసి ధరఖాస్తు పత్రంతో పాటు అందజేయాలని చెప్పారు. అశ్వారావుపేట స్టేషన్ పరిధిలో 9 ధరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరంచంద్, ఎస్‌హెచ్‌వోలు కొత్తగూడెం జయశ్రీ, పాల్వంచ గురునాథ్, అశ్వారావుపేట నాగయ్య, భద్రాచలం రెహమున్నీసా, మణుగూరు రాంమూర్తి, ఇల్లెందు రాంప్రసాద్‌లు పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేసే అరెస్టులే మాకు బహుమానమా

**-పోలీసులచే అరెస్టు అయిన సెకండ్ ఏఎన్ఎంల ఆవేదన**

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :*



కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలను నిలపడానికి మా ప్రాణాలను పణంగా పెట్టి వైద్య చికిత్సలు చేస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులను బహుమా ణంగా ఇచ్చిందని సెకండ్ ఏఎన్ఎంలు ఆవేదన వ్యక్తం చేశారు. సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న దుమ్ముగూడెం మండల సెకండ్ ఏఎన్ఎంలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గత 15 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ బేసిక్‌లో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలకు ఎటువంటి పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో సెకండ్ ఏఎన్ఎంలు జె.పద్మ, ఎస్.పూర్ణ, తిరుపతమ్మ, సారికలు, తదితరులు ఉన్నారు.

## పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తా

*చుంచుపల్లి, ఆగస్టు 4 - (ప్రభాతవార్త):*



మండలంలోని ప్రశాంత్‌నగర్ పంచాయతీ అభివృదిద కోసం కృషి చేస్తానని జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబడుతున్న పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. చుట్టూ ప్రహరీ గోడ బోరు ఏర్పాటు చేసి పంచాయతీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అనారు. ఎంపీపీ బదావత్ శాంతి, సర్పంచ్ పద్మ, ఉప సరపనంచ్, వార్డు మెంబర్లు, ఉద్యమకారులు రాజుగౌడ్, రాజశేఖర్, డిడినద రామన్‌లు పాల్గొన్నారు.

## సుజాతనగర్ మండలంలో జనసేన నాయకుల పర్యటన

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 4 - (ప్రభాతవార్త):*



మండలంలోని పాత అంజనాపురం, చిమ్మాతండా గ్రామాల్లో జనసేన కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జి వేముల కార్తీక్ పర్యటించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని వారికి రాబోయే రోజుల్లో ఏ కష్టం వచ్చినా జనసేన అండగా ఉంటుందని, అలాగే కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తున్నందున ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్యాణ్, హరీష్, జేమ్స్ పాల్గొన్నారు.

## పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి

*ఖమ్మం, ఆగస్టు 4, (ప్రభాతవార్త :*

పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ శుక్రవారం పేర్కొన్నారు. డ్రైడేను పురస్కరించుకుని ఐడీఓసీలోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. శాఖల అధికారులు, సిబ్బంది తమ తమ కార్యాలయం లోపల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టి ఐడీఓసీ ఆవరణలో పిచ్చి మొక్కల తొలగింపు చేశారు. వర్షాకాలం కావున పరిశుభ్రతను పాటించాలని నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇంటి లాగే కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీపీఆర్ఎంఎస్ - ఎన్ఈ కోలిండియా బోర్డాఫ్ ట్రస్టీల సమావేశం

*కొత్తగూడెం, ఆగస్టు 4 - ప్రభాతవార్త:*



కోల్‌కత్తాలోని కోల్ భవన్‌లో శుక్రవారం 4వ సీపీఆర్ఎంఎస్ - ఎన్ఈ కోలిండియా బోర్డాఫ్ ట్రస్టీల సమావేశాన్ని నిర్వహించారు. ఏబీకేఎంఎస్ బీఎంఎస్ తరపున పి.మాధవ్ నాయక్ హాజరయ్యారు. సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ స్కీంలో ఇంతవరకు సభ్యులు కానీ వాళ్లకు 31.12.2023 వరకు మాడిఫైడ్ స్కీలో డబ్బులు కట్టి జాయిన్ అవ్వడానికి అవకాశం కల్పించబడిందని, పదవీ విరమణ పొందిన సింగరేణి కార్మికులు ఈ స్కీంలో జాయిన్ అవడానికి వెంటనే సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ సభ్యుల డేటా ఆన్‌లైన్ చేయాలని, స్మార్ట్ కార్డు సభ్యులందరికీ జారీ చేసేందుకు వెంటనే తగిన చర్యలు తీసుకునేందుకు నిర్ణయం తీసుకున్నారని, దివ్యాంగు పిల్లలకు క్రిటికల్ డిసీస్‌తో వైద్య సౌకరనయం చేసినచో అపరిమితమైన స్కీం అన్‌లిమిటెడ్‌లోనే వైద్య సౌకర్యం అందించాలని దానికి తగిన సర్క్యులర్స్ ఇవ్వాలని నిర్ణయం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో బోర్డాఫ్ ట్రస్టీస్ చైర్మన్, పర్సనల్ వినయ్ రంజన్, హెచ్ఎం మిశ్రా, డైరెక్టర్ పర్సనల్ సీసీఎల్ సునీల్ కుమార్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఫైనాన్స్, గౌతమ్ బెనర్జీ జీఎం పర్సనల్, బీఎంఎస్ యూనియన్ ప్రతినిధి పి.మాధవ్ నాయక్, ముగ్గురు ఇతర కార్మిక సంఘాల నాయకులు పవన్‌కుమార్ పాల్గొన్నారు.

# ఛలో అసెంబ్లీకి వెళ్లే వారిని అరెస్టు చేసిన పోలీసులు

**-కాంట్రాక్టు బేసిస్‌లో పనిచేసే సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి**

*ములకలపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :*




మండలంలోని సెకండ్ ఏఎన్ఎంలు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నరాటి ప్రసాద్‌లను ములకలపల్లి పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నరాటి ప్రసాద్ పోలీసుల చర్యను, ప్రభుత్వ తీరును ఖండిస్తూ మరోపక్క కాంట్రాక్టు బేసిస్‌లో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను ఎలాంటి పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గత 15 సంవత్సరాలుగా బేసిస్‌లో పనిచేస్తున్న వారిని ప్రభుత్వం గుర్తించాలని వారి పోరాటానికి జూలై 26న నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసిందని, ఆ నోటిఫికేషన్‌లో 30 మార్కులు వెయిటేజ్ ఇచ్చి ఇప్పుడు 20 మార్కులకు కుదించారని 40 మార్కులకు వెయిటేజి ఇవ్వాల్సిందిపోయి సగానికి కుదించడం పట్ల మండిపడ్డారు. నోటిఫికేషన్ రద్దుతో పాటు సెకండ్ ఏఎన్ఎంలందరినీ రెగ్యులర్ చేయాలని, శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న తమను అరెస్టు చేయడం తగదని, అరెస్టు అయిన సెకెండ్ ఏఎన్ఎంలపై కేసులు నమోదు చేయొద్దని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. మహిళలని కూడా చూడకుండా రాత్రి, తెల్లవారుజామున అరెస్టు చేయడమేమిటని ఆరోపించారు. ఇలాంటి చర్యలకు దిగితే రాబోయే రోజుల్లో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో సెకెండ్ ఏఎన్ఎంలు బానోతు ప్రియాంక, అనిత, ఈశ్వరమ్మ, కె.గీత, రమాదేవి, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు బీజేపీ కుట్ర చేసినా కాంగ్రెస్ అడ్డుకుంటుంది

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 4 - ప్రభాతవార్త:*



ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు బీజేపీ ఎంత ప్రయత్నించినా కాంగ్రెస్ పార్టీ దానిని అడ్డుకుంటూనే ఉంటుందని రాహుల్‌గాంధీ సూరత్ కోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మహిళా డీసీసీ ప్రెసిడెంట్ తోట దేవీప్రసన్న అన్నారు. భారత్ జోడో యాత్రతో ప్రజా ఆకర్షణ పెరిగినటువంటి రాహుల్‌గాంధీపైన కక్షపూరిత రాజకీయాలు చేసునతన్న బీజేపీకి సుప్రీంకోర్టు చెంపపెట్టు సమాధానం చెప్పిందని, రాహుల్‌గాంధీపై సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు నిలుపుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# కేసీఆర్ ఉన్న పళంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంలో అంతర్యాం ఏమిటి

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 4 - ప్రభాతవార్త:*



ఉన్న పళకంగా సీఎం కేసీఆర్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంలో అంతర్థాం ఏమిటని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ప్రశ్నించారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ రైటర్‌బస్తీలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ సిబ్బంది రెండు నెలలు సమ్మె చేస్తే పట్టించుకోని కేసీఆర్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కేసీఆర్ ఆడుతున్న డ్రామా అంటూ ఆయన ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం ఇప్పుడు మాయమాటలు చెప్పి విలీనం చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎప్పుడో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఎప్పటినుండో చెప్పుకుంటూ వస్తూనే ఉందని, ఈ రకంగా చూసుకుంటే నైతికంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్మికుల కర్షకుల పక్షాన పోరాటం చేసే పార్టీ, ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దగ్గర నిధులు లేవు ఏడు లక్షల కోట్ల అప్పులు ఉన్నాయి... అందుకు హడావుడి చేసి కలుపుకుంటూది, అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని మ్యాన్ ఫెస్టోలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, మల్లికార్జున్, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, పాల్వంచ బీసీ సెల్ పట్టణ అద్యక్షుడు చారీ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు పెన్నులు, బుక్స్ వితరణ

*కొత్తగూడెం, ఆగస్టు 4 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 మైన్ ఎంప్లాయిస్ సోషల్ సెక్యూరిటీ ఫండ్ ద్వారా రుద్రంపూర్ చుట్టు పక్కల గల గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు అవసరమైన స్టడీ మెటీరియల్స్, బుక్స్, పెన్సిళ్లు, పెన్నులు, పలకలు, ప్లేట్లును పీవీకే 5 గని అధికారులు, అన్ని యూనియన్ల నాయకులు వెళ్లి పిల్లలకు పంపిణీ చేశారు. లక్ష్మీపురం తండా స్కూల్, త్రీ ఇంక్లైన్ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల, అంగన్‌వాడీ స్కూల్‌కు స్టడీ మెటీరియల్స్‌ను అండర్ గ్రౌండ్ ఏజెంట్ రవీందర్, పీవీకే గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, అన్ని యూనియన్ల నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదే విధంగా గాజులరాజం బస్తీలోని నిరుపేద మహిళ కుటుంబానికి జీవనోపాధికి ఆర్థిక చేయూత అందివ్వడం జరిగింది. ఆ పేద కుటుంబం హోటల్ నడుపుకోవడానికి జీవనం సాగించడానికి ఆర్థిక సహాయంతో పాటు హోటల్‌కు అవసరమైన వంట సామాగ్రిని అందించారు. చిలక రాజయ్య, హుమాయున్, విజయగిరి శ్రీనివాస్, రుషి, ఆసిఫ్, టీచర్ గౌతమ్, వార్డు మెంబర్ భూక్యా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# గడపగడపకు విజయబాయి

*జూలూరుపాడు, ఆగస్టు 4 - ప్రభాతవార్త:*



గడపగడపకు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కొమ్ముగూడెం గ్రామ పంచాయతీలో వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు విజయబాయి ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో గత 30 రోజులుగా చేస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్ల సమ్మెకు ఆమె సంఘీభావాన్ని తెలిపి స్వయంగా భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పంచాయతీ కార్మికుల న్యాయమైన కోర్కెలు తీర్చాలని, భవిష్యత్తులో పంచాయతీ కార్మికులు తీసుకునే ఏ కార్యక్రమానికైనా తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లేళ్ల వెంకటరెడ్డి, దుద్దుకూరి మధుసూధన్ రావు, బానోత్ లాలు, ధరావత్ రాంబాబు, తాళ్లూరి లక్ష్మయ్య, పోతురాజు నాగరాజు, కోట కుమార్, బానోత్ లాలు, శివ, భూక్యా చందర్, దేవేందర్‌లు పాల్గొన్నారు.

# ఛలో అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు

*జూలూరుపాడు, ఆగస్టు 4 - ప్రభాతవార్త:*




ఛలో అసెంబ్లీ ముట్టడికి బయల్దేరేందుకు సిద్ధమవుతున్న సెకండ్ ఏఎన్ఎంలను పోలీసులు అడ్డుకున్నారు. కాంట్రాక్టు బేసిక్‌లో పనిచేస్తున్న తమకు ఎటువంటి పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని అసెంబ్లీ ముట్టడికి బయల్దేరిన మండలంలోని సెకండ్ ఏఎన్ఎంలను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలను నిలపడానికి తమ ప్రాణాలను ఎదురొడ్డి కష్టపడిన తమకు ప్రభుత్వం అరెస్టులను బహుమానంగా ఇచ్చిందని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న తమను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బానోత్ పార్వతి, అరెస్టు అయిన వారిలో రీనా, జీజా, సావిత్రి, అనూష, సుశీల, పరమేశ్వరి, నాగలక్ష్మీ, రాణిలు ఉన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

*ములకలపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త :*

ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు తాజాగా రూ.లక్షలోపు రుణమాఫీ చేసి తన మాటను నెరవేర్చుకున్నారని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు, ఉద్యమనాయకులు పాలకుర్తి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని పొగళ్లపల్లిలోని రైతువేదిక వద్ద నాయకులు, రైతులతో కలిసి ఆయన సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానం చాటుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల కోసం అహర్నిశలూ పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని, రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ రైతుబాంధవుడయ్యారని, రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. పూరేటి నర్సింహారావు, జలగం సుభాష్, లీలా శ్రీను, వనమా రాజబాబు, వినోద్, సత్యం, రైతులు పాల్గొన్నారు.

# చె(చి)త్త శుద్ధి కరువాయే...

- చెత్తపైనే బ్లీచింగ్
- ప్రశ్నించిన ప్రజలపై సిబ్బంది ఘాటు సమాధానం
- కార్యదర్శి చెప్పనిదే మేం చేయమంటున్న వైనం





**చుంచుపల్లి-ప్రభాతవార్త:**

**అసలే వర్షాకాలం... 26 రోజుల నుంచి పంచాయతీ కార్మికుల సమ్మె... అనంతరం జీపీ కార్మికులు సమ్మె బాట వదిలి... విధులకు హాజరవుతున్న సమయంలో ఒక వైపు వర్ష ప్రభావం తగ్గుముఖం పట్టడంతో... ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వీధులన్నీ చెత్తా చెదారంతో పేరుకుపోయి ప్రజలు ఏ వ్యాధి సోకుతుందోనని బిక్కుబిక్కు మంటున్నారు... చె(చి)త్త శుద్ధి లేక భయం గుప్పెట్లో నివసిస్తున్నారు. ఇదీ మండలంలోని ఎన్‌కే నగర్ గ్రామ పంచాయతీ ప్రజలు పడుతున్న అవస్థలు.**

గత 26 రోజుల అనంతరం జీపీ కార్మికుల సమ్మె బాట వదిలి విధులకు హాజరవుతూ వారి పనితీరు అంతంత మాత్రంగానే కనిపిస్తుంది. వర్షాకాలం కావడంతో రోడ్లపై, మురికి కాలువల్లో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి మురుగు కంపు కొడుతున్న కానీ పారిశుధ్య కార్మికులు చెత్తా చెదారం తీసివేయకుండా చెత్త పైనే బ్లీచింగ్ పౌడర్ చల్లి చేతులు దులుపుకుంటున్నారు. చెత్తాచెదారం తీయకుండానే ఇదేమి పని అని పంచాయతీలోని వార్డుల ప్రజలు ప్రశ్నించగా... మాకు సెక్రటరీ చెప్పింది చేస్తామని చెప్పడంతో ప్రజలు ఒక్కసారి అవాక్కయ్యారు. వార్డు మెంబర్లు కూడా ప్రశ్నించిన కానీ ఇదే సమాధానం. ఇంత గొప్ప పంచాయతీ పనితీరును ఎక్కడ చూడలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలే 26 రోజుల నుంచి జీపీ కార్మికులు రాక, ఒక దిక్కు వర్ష ప్రభావంతో, రోడ్లపై కాలువల్లో చెత్తాచెదారం కుళ్లిపోయి మురుగు వాసనతో దోమలు వ్యాపించి దోమ కాటుకు ప్రజలకు ఏ వ్యాధి సోకుతుందోనని, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలోని వార్డులన్నీ చెత్తాచెదారం లేకుండా డ్రైనేజీలోని చెత్తను తొలగించి, ఆపై బ్లీచింగ్ చల్లే ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. అంతే కానీ పైపైన చెత్తాచెదారం తొలగించకుండా క్షేత్రస్థాయిలో శుభ్రపర్చి గ్రామ ప్రజలకు ఏ వ్యాధులు ప్రబలకుండా చిత్తశుద్ధితో గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులు, అధికారులు దృఢ సంకల్పంతో పనిచేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**- కార్యదర్శి చెప్పనిదే మేం చేయం...**

చెత్తపైనే బ్లీచింగ్ ఎందుకు చల్లుతున్నారు... మొత్తం శుభ్రం చేసిన తర్వాత చల్లండి అంటూ వార్డు ప్రజలు, వార్డు మెంబర్లు పారిశుధ్య సిబ్బందికి చెప్తే... వారు మరీ ఘాటుగా సమాధానం ఇస్తున్నారు. మీరెవ్వరు మాకు చెప్పడానికి... మాకు పంచాయతీ సెక్రటరీ ఏం చేయాలో ముందే చెప్పేశారు... వారు చెప్పినట్లే చేస్తున్నాం... వారు చెప్పనిది మేం చేయం అంటూ సమాధానం ఇవ్వడంతో ప్రజలు అవాక్కవుతున్నారు. అంటే సెక్రటరీ గారికి పారిశుధ్య పనులు చేయించడంలో ఎంత చిత్తశుద్ధి ఉందో కనిపిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అంటే ఎక్కడి చెత్త అక్కడే ఉంచి... ఏం క్లీన్ చేయకుండానే తూతూ మంత్రంగా బ్లీచింగ్ చల్లేయండి అంటూ చెప్పడం విడ్డూరంగా ఉందంటూ సదరు అధికారి పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంటే అసలు బ్లీచింగ్ చల్లుతున్నారా... లేదా బ్లీచింగ్ పేరుతో అందులో సున్నం ఏమైనా కలిపి చల్లేస్తున్నారా అంటూ ప్రజలు అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు.

**దురుసుగా ప్రవర్తించిన సిబ్బందిపై, కార్యదర్శిపై చర్యలు తీసుకుంటాం : మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ**



దురుసుగా ప్రవర్తించిన సిబ్బంది, కార్యదర్శిపై చర్యలు తీసుకుంటామని మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ప్రజలపై దురుసుగా ప్రవర్తించిన సిబ్బందిపై, కార్యదర్శిపై చర్యలు తీసుకుంటామన్నారు. అయితే పూర్తి విచారణ జరిపి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.



## చాయ్ బాక్స్ ఫ్రాంచైజింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

కార్పొరేషన్ పరిధిలో గల 23వ డివిజన్ ముస్తఫా నగర్ నందు యర్రంశెట్టి భాస్కర్, ఈసం నర్సయ్యలచే నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ బాక్స్ ఫ్రాంచైజింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌లు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు స్థానిక కార్పొరేటర్ ఎస్‌కె.మక్బూల్, మంత్రి పిఏ రవికిరణ్, డివిజన్ నాయకులు నరసింహారావు ఇలియాజ్, నిర్వాహకుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## షేక్ మక్బూల్ పర్యవేక్షణలో డ్రై డే

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 23వ డివిజన్ పరిధిలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశానుసారం కార్పొరేటర్ షేక్ మక్బూల్ పర్యవేక్షణలో పోలీస్ ఫ్యామిలీ క్వార్టర్స్ ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించడం జరిగింది. పాత కూలర్స్, పాత టైర్లు, రోళ్లు, పైపులు, పూల కుండీలలో నిల్వ ఉన్న నీటిని తొలగించి టెమోపాస్ మందును పిచికారి చేశారు. అనంతరం మక్బూల్ మాట్లాడుతూ.. పరిధిలో గల ప్రజలకు తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఉమాదేవి, ఎస్తేరు రాణి, కాశీమూన్, ఆర్పీ మహేశ్వరి, పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎలోపీ రాజు, మున్సిపల్ అకౌంట్ ఆఫీసర్ శివలింగం, డివిజన్ నాయకులు ముజ్జు భాయ్, జవాన్ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సుందరయ్యనగర్‌లోని సమస్యలను పరిష్కరిస్తాం

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**

**సారపాక, ప్రభాతవార్త :**

సారపాక పట్టణంలోని సుందరయ్య నగర్‌లోని సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని 2021లో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే రేగా కాంతారావు సారపాక సుందరయ్య నగర్ ప్రాంతాన్ని సందర్శించి వెంటనే రోడ్లు, డ్రైనేజీలు, మంచినీరు సమస్యలు, ఇంటి నెంబర్లు పరిష్కారం చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, పాపినేని సరోజన, ఎస్‌కే.అబిద, పార్టీ సభ్యులు పాల్గొని ఎమ్మెల్యేకి సమస్యలతో కూడిన దరఖాస్తు అందజేశారు. ఆ ప్రాంతంలో సమస్యలు కూడా చూపించారు. వెంటనే సమస్యలన్నీ పరిష్కారం అయ్యేవిధంగా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# హక్కుల రక్షణకు నిరంతర పోరాటాలు

- సింగరేణిలో రాజకీయజోక్యం ఎక్కువైంది
- మణుగూరు ఏరియా ఎస్‌సీడబ్ల్యూయూ 12వ మహాసభలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య




**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 4 :**

సింగరేణి కార్మికుల పక్షాన హక్కుల రక్షణ కొరకు ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) 12వ మహాసభలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థలో పుట్టిన మొదటి సంఘం ఎస్‌సీడబ్ల్యూయూ అని 81 సంవత్సరాలు కార్మికుల పక్షాన హక్కుల రక్షణ కోసం పోరాడుతూనే ఉన్నామన్నారు. అనాపైసల జీతం నుంచి లక్ష రూపాయల వేతనాల వరకు వేజ్‌బోర్డుల ద్వారా సాధిస్తున్నామన్నారు. సింగరేణిలో యాజమాన్యం, రాష్ట్రప్రభుత్వం, గుర్తింపు సంఘం కుమ్మక్కై సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరగకుండా చేస్తున్నారన్నారు. రాజకీయ జోక్యం సింగరేణిలో ఎక్కువైందన్నారు. సింగరేణిలో ఉన్న బొగ్గు బావులు తప్ప కొత్త బావులు తీయడం లేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సింగరేణిని ప్రైవేటీకరణ చేయడంలేదని అంటూనే బొగ్గు బ్లాకులను ప్రైవేటు వారికి కేటాయిస్తున్నారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4కోడ్‌లుగా కేంద్రప్రభుత్వం మార్చిందని, దీనికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక నిరసన, ఆందోళనలు నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. కొత్తబావులు తీసి యువతకు ఉపాధి కల్పించాలనేదే ఎస్‌సీడబ్ల్యూయూ ధ్యేయమన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, అడ్వైజర్ దమ్మాలపాటి శేషయ్య, ఏరియా బ్రాంచి కార్యదర్శి వై.రాంగోపాల్, సీపీఐ రాష్ట్ర నాయకులు బొల్లోజు అయోధ్యచారి, మున్నా లక్ష్మీకుమారి, బి.వీరాస్వామి, కుటుంబరావు, ఎంపీ.రామనర్సయ్య, ఆవుల నాగరాజు, నంబూరి శ్రీనివాస్, గోపిశెట్టి శివయ్య, మేకల ఈశ్వర్, ఆదర్ల సురేందర్, అన్ని గనులు, డిపార్టుమెంట్ల పిట్ సెక్రెటరీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేపర్‌బాయ్ నుంచి డాక్టరేట్ వరకు..

**కష్టాలు, కన్నీళ్ళను అధిగమించిన కూలి బిడ్డ..**

ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 4, ప్రభాతవార్త ః

కష్టాలను కన్నీళ్ళను అధిగమించి ఓ కూలి బిడ్డ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందాడు. కడు పేదరికం, ఆకలితో అలమటిస్తూనే తన విద్యా ప్రసాదాన్ని ఆపకుండా ముందుకు సాగుతూనే అత్యున్నత డిగ్రీ పీహెచ్‌డిని సాధించారు. పాఠశాల సమయంలో పుస్తకాల కోసం వ్యవసాయ కూలీగా పనిచేశారు. ఇంటర్, డిగ్రీ చదువుతున్న రోజుల్లో పేపర్‌బాయ్‌గా పనిచేవారు. ఎన్ని కష్టాలు ఎదురైనా తల్లిదండ్రులకు భారం కాకుండా విద్యాభ్యాసాన్ని కొనసాగించారు.

**- చదివింది మొత్తం ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే...**

10వ తరగతి వరకు పిండిప్రోలు ఉన్నత పాఠశాలలో, ఇంటర్మీడియట్ పిండిపోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్ర ఖమ్మంలోని ఎస్ఆర్అండ్ బిజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, పీడీఓయూలో చేశారు. బీఈడి హైదరాబాద్‌లోని విజ్ఞాన్ కాలేజిలో చదివారు.

**- ఆ గ్రామం నుండి మొదటి డాక్టరేట్....**

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం వెదుళ్ళ చెరువు గ్రామానికి చెందిన కాంపాటి వెంకన్న, కాంపాటి సుశీల దంపతుల కుమారుడు రామకృష్ణ తండ్రి దినసరి కార్మికుడు



కాగా తల్లి వ్యవసాయ కూలి కాగా తన సొంత గ్రామం నుండి పీహెచ్‌డీ పూర్తి చేసిన మొట్టమొదటి వ్యక్తి కావడం గమనార్హం.

**- విద్యారంగంలో సంస్కరణలపై పరిశోధన.....**

ఓయూలోని ఆర్ట్స్ కళాశాలలో ఎంఏ రాజనీతి శాస్త్రం విభాగంలో పీజీ పూర్తి చేశారు. అనంతరం ఇదే విభాగం నుండి పాలసీ రిపార్మ్స్ అండ్ థెయిర్ ఇంప్లిమెంటేషన్ ఇన్ ఇండియన్ ఎడ్యుకేషన్ కేస్ స్టడీ స్కూల్, కాలేజి, యూనివర్సిటీ ఎడ్యుకేషన్ ఇన్ తెలంగాణ అనే అంశంపై ప్రముఖ సామాజిక శాస్త్రవేత ప్రొపెసర్ పి ముత్తయ్య పర్యవేక్షణలో సిద్దాంత గ్రంథాన్ని సమర్పించారు. ఆత్మ విశ్వాసం, ఆచరణ ఉంటే పేదరికం అనేది ఉన్నత చదువులకు ఆటంకం కాదని, తన తల్లిదండ్రులు క్రమ శిక్షణతో తనను చదివించడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. రామకృష్ణ సమాజ ప్రగతి తన వంతు కృషి



చేస్తానని పేర్కొన్నారు.

**- డాక్టరేట్ రావడం పట్ల హర్షం....**

డాక్టరేట్ రావడం రాజనీతి శాస్త్రం ప్రొపెసర్లు, పలువురు అధ్యాపకులు, స్నేహితులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. తన పరిశోధన కాలంంలో జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో పరిశోధన పత్రాలు మర్పించారు. పలు జాతీయస్థాయి రీసెర్చ్ జర్నల్స్‌లో పరిశోధన వ్యాసాలు రాశారు.

**- తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుగా కీలకపాత్ర....**

మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా జర్నలిస్టుగా కీలక పాత్ర పోషించారు. 2000 నుండి 2014 మద్యకాలంతో జరిగిన అనేక పోరాటాల సమయంలో అనేకసార్లు లాంటి దెబ్బలు తిన్నారు. రామకృష్ణకు డాక్టరేట్ రావటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# పెండింగ్‌లో ఉన్న పెన్షన్‌ల సమస్యలను పరిష్కరించాలి

**-ఆసరా ఫింఛన్లపై బిల్‌కలెక్టర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించిన మేయర్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం మేయర్ ఛాంబర్ నందు శుక్రవారం బిల్ కలెక్టర్‌తో సమావేశం నిర్వహించారు. కార్పొరేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పెన్షన్లు వెంటనే పరిష్కారం కావాలని నగర మేయర్ ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వాటిని సంబంధిత బిల్ కలెక్టర్లు ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి రిపోర్టును అందించాలని అన్నారు. ప్రస్తుతం పెండింగులో ఉన్న 632 పెన్షన్లను తక్షణమే వెరిఫికేషన్ చేసి మంజూరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ఓ జి శ్రీనివాస్, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**-బీసీ భవన్ నిర్మాణ పనులను పరిశీలించిన సుడా చైర్మన్, మున్సిపల్ కమిషనర్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కృషితో ఖమ్మం నగరంలోని తెలంగాణ తల్లి విగ్రహం బైపాస్ రోడ్డు నందు నూతనంగా రూ. 2కోట్లతో నిర్మించే బీసీ భవన్ నిర్మాణ పనులను శుక్రవారం ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి



పర్యటించి అక్కడ జరిగే పనులను పరిశీలించి, నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, క్షేత్రస్థాయిలో తరచు పనులను పర్యవేక్షిస్తూ త్వరగా పనులను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, మున్సిపల్ డీఈ రంగారావు, ఏఈ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాన్సన్ కిడ్స్‌లో ఘనంగా ఆరెంజ్ డే వేడుకలు



ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త

ఖమ్మం నగరంలోని జాన్సన్ కిడ్స్ పాఠశాలలో ఆరెంజ్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కాషాయపు దుస్తులు ధరించి, కాషాయ వర్ణపు వస్తులు ఒక చోటుకు చేర్చి సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సౌభాగ్య మాట్లాడుతూ.. కాషాయ వర్ణపు విశిష్టతను వివరించారు. కాషాయ రంగు వివేకాన్ని పెంచుతుందన్నారు. దీంతో పాటు సమానత్వాన్ని ఏర్పరుస్తుందని తెలిపారు. నారింజ రంగు కలతలు లేకుండా చేసి ప్రశాంతత చిత్తాని ఇస్తుందని వివరించారు. పిల్లలకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ వాటి విశిష్టతను తెలియజేయడంలో తమ పాఠశాల ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.






# ప్లాస్టిక్ నియంత్రణ ప్రతి పౌరుని బాధ్యత

**-మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ బి.మల్లేశ్వరి**

ఖమ్మంక్రైం, ప్రభాతవార్త:

శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, ప్లాస్టిక్ వాడకం నియంత్రణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్కూల్ చైర్ పర్సన్ హృదయ మీనాన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం పోలీస్ కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ బి.మల్లేశ్వరి హాజరైయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ డిప్యూటీ కమీషనర్, స్కూల్ చైర్ పర్సన్ హృదయ మీనాన్‌లు మాట్లాడుతూ.. నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగ తగ్గించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వల్ల కాలుష్యం పెరిగి పర్యావరణానికి పెనుముప్పుగా మారుతోందన్నారు. నగరంలో ప్లాస్టిక్ నిర్మూలన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. అందరూ సహకరిస్తే నగరాన్ని ఆదర్శ పట్టణంగా మార్చవచ్చని పేర్కొన్నారు. ఒక ఉద్యమంలా ప్లాస్టిక్ నివారణ చేపడతే మట్టిపాత్రలు, కాగితపు ప్లేట్లు, గుడ్డ సంచులు, స్టీలు ప్లేట్లు వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. అనంతరం ప్లాస్టిక్ నిర్మూలనలో భాగస్వామ్యం అవుతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రాజు, సిఐ అంజలి, ఆర్ఐ కామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం 4 వీలర్ టెక్నీషియన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**-ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలో శుక్రవారం కరణగిరి మున్నేరు వరద బాధితులకు ఖమ్మం 4 వీల్లర్ ఆల్ టెక్నీషియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి పాల్గొని మెకానిక్లు అందరితో కలిసి వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. సుమారు రెండు వేల మందికి నెలకి సరిపడే సరుకుల పంపిణీ చేస్తామన్నారు. అనంతరం సారంగపాణి మాట్లాడుతూ.. యువకులు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని, అలాగే భవిష్యత్తులో ఇంతకంటే గొప్ప కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు తమ వంతు సహాకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం 4 వీల్లర్ ఆల్ టెక్నీషియన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఫోర్ వీలర్ ఆల్ టెక్నీషియన్ సభ్యులు సీబీస్ మోటార్స్ పాషా, సీత మోటార్స్ కిషోర్, కుషిమోటార్స్ అలీమ్, కార్ ఎలక్ట్రిషన్ అక్బర్, మెకానిక్ పాషా, తదితర మెకానికులు, యూనియన్లు, నాయకులు పాల్గొన్నారు.




# వర్షాకాలం వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**- మణుగూరు ఏరియా ఆస్పత్రి వైద్యులు డాక్టర్ శేషగిరిరావు**



*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 4 :*
వర్షాకాలం వ్యాధులపట్ల జాగ్రత్తగా ఉండాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రి వైద్యులు డాక్టర్ శేషగిరిరావు అన్నారు. ఆయన శుక్రవారం పీకేఓసీ-2 ప్రాంగణంలో వర్షాకాల వ్యాధుల నివారణపట్ల తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాధుల భారినపడకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ముఖ్యంగా కలుషిత నీటి ద్వారా టైఫాయిడ్, హెపటైటీస్, వాంతులు, విరోచనాలతో పాటు డెంగ్యూ, మలేరియా, కలరా వంటి విషజ్వరాలు ప్రభలే అవకాశ ఉంటుందన్నారు. అందరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో గని సేఫ్టీ అధికారి లింగబాబు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## మణుగూరు సీఐని కలసిన దోసపాటి

*అశ్వాపురం,ఆగస్టు04,ప్రభాతవార్త.*



మణుగూరు సీఐగా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన బాలాజీ వరప్రసాద్‌ను శుక్రవారం దోసపాటి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలసి బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రమాదాలను నివారించేందుకే వాహన తనిఖీలు

*అశ్వాపురం,ఆగస్టు04,ప్రభాతవార్త.*



రహదారులపై ప్రమాదాలను నివారించేందుకే పోలీసుల ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తిరుపతిరావు అన్నారు.శుక్రవారం సాయంత్రం ఆయన పోలీస్ సిబ్బంది సహాయంతో మండలకేంద్రంలోని చింతిర్యాల క్రాస్‌రోడ్డులో విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు.ప్రతి వాహనం యొక్క పత్రాలను పరిశీలించారు.సరియైన పత్రాలు లేని వాహనదారులకు చలాన్లు విధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలపైవున్న పెండింగ్ చలాన్లను వెంటనే చెల్లించాలని,ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కారు నడిపేవారు సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు.

## మల్లెలమడుగులో ముమ్మరంగా పారిశుధ్యపనులు

*అశ్వాపురం,ఆగస్టు04,ప్రభాతవార్త.*



మల్లెల మడుగు పంచాయతీలో శుక్రవారం సర్పంచ్ కోడి కృష్ణవేణి పర్యవేక్షణలో పంచాయతీ సిబ్బంది పారిశుధ్యపనులను ముమ్మరంగా చేపట్టారు. ఇటీవల కురిసిన ఎడతెరిపిలేని వర్షాలకు తోడు పంచాయతీ సిబ్బంది సమ్మెలో వుండటంతో గ్రామంలో చెత్త పేరుకుపోయి,రోడ్ల కిరువైపుల పిచ్చిమొక్కలు మొలిచాయి.గత రెండురోజులుగా చెత్తను,పిచ్చిమొక్కలను తొలగించిన పంచాయతీ సిబ్బంది దుర్వాసన వెదజల్లకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లారు.పంచాయతీ విస్తీర్ణం ఎక్కువగా వున్నందున గ్రామంలో బ్లీచింగ్ చల్లేందుకు రెండురోజులు పడుతుందని గుమస్తా యెడెల్లి శ్రీను తెలిపాడు.

## ఛలో అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 4 :*
కాంట్రాక్టు ఏఎన్ఎం లుగా పనిచేస్తున్న వారిని ఎటువంటి పరీక్షలు లేకుండా రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని శుక్రవారం పోలీసులు అడ్డుకున్నారు. సెకండ్ ఏఎన్ఎంలను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సెకండ్ ఏఎన్ఎంలు మాట్లాడుతూ.. తమను రెగ్యూలర్ చేసేవరకు పోరాటం ఆపేప్రసక్తే లేదన్నారు.

## పగిడేరులో హెల్త్‌క్యాంపులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 4 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పగిడేరు గ్రామపంచాయతీలోని పగిడేరు, శాంతినగర్, ఎస్టీకాలనీ, విప్పలగుంపు గ్రామాలలో హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. ఆయా గ్రామాలలో ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, డాక్టర్ అనీష, పుష్పరాణి, రాంప్రసాద్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేటర్ల సూటబుల్ జాబ్ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలి

**- ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులకు ఏరియా ఆపరేటర్ల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 4 :*



ఈపీ ఆపరేటర్ల సూటబుల్ సమస్య పరిష్కారానికి చొరవచూపాలని కోరుతూ మణుగూరు ఏరియా ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాసర్‌పాష, శ్రీనివాసరావు, ప్రేమ్‌కుమార్, శంకర్, జానకీప్రసాద్, రవీందర్, మేకల ఈశ్వర్, రమేష్, రాజశేఖర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని పైడిగూడెం గ్రామానికి చెందిన గడ్డం జోగయ్య అనే రైతుకు చెందిన పూరిళ్ళు గురువారం అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకుడు డా.తెల్లం వెంకట్రావు, దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.3వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందించారు. జోగయ్య కుటుంబానికి ప్రభుత్వ పరంగా వచ్చే నష్టపరిహారాన్ని త్వరిత గతిన వచ్చేలా అధికారులతో మాట్లాడుతానని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కంగాల వెంకటేష్, కణితి సమ్మయ్యదొర, గడ్డం కృష్ణ, కంగాల నాగరాజు, పాయం వెంకటేశ్వర్లు, సాయి, రాజ్‌కుమార్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎంలో 50 కుటుంబాలు చేరిక

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు**

*చర్ల ప్రభాతవార్త:*



పేదలకు అండగా పోరాటాలు ఉధృతం చేస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, మాజీ డిసిసిబి ఛైర్మన్ సీనియర్ నాయకులు యలమంచిలి రవికుమార్‌లు అన్నారు. శుక్రవారం కొత్తపల్లి కాలనీకి చెందిన వివిధ రాజకీయ పార్టీల నుంచి 53 కుటుంబాలు సిపిఎంలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మచ్చా రామారావు, కారం పుల్లయ్య మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ప్రజా సమస్యలు ఉన్నంతకాలం సిపిఎం పోరాడుతూనే ఉంటుందని, పేదలంతా ఐక్యంగా సిపిఎంలో చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, మండల కార్యదర్శి కారం నరేష్, పొడుపుగంటి సమ్మక్క, బందెల చంటి, తాటి నాగమణి, బాలాజీ, నరేంద్ర, మల్లారపు నర్సయ్య, ఇసంపల్లి నర్సింహారావు, ఇసంపల్లి సతీష్, కొప్పుల శేఖర్, పూసం భద్రకేళి, గద్దల రాణి, ఇసంపల్లి వెంకన్న, మడిపల్లి రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## జీపీఎఫ్ సమస్యల పరిష్కారానికై నిరసన ప్రదర్శన విజయవంతం చేయండి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
జిల్లా పరిషత్‌తో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జీపీఎఫ్ సమస్యల పరిష్కారానికై ఈ నెల 5వ తేదీన జరిగే నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ దుమ్ముగూడెం మండలం జనరల్ సెక్రటరి బీ.రవి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో టీపీటీఎఫ్ దుమ్ముగూడెం మండలం కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా బీ.రవి మాట్లాడుతూ .. ఉపాధ్యాయుల భవిష్య నిధి కింద మూల వేతనంపై ఇన్సూరెన్స్ ఉన్న వారికి 6 శాతం లేదా .. లేనివారికి 12 శాతం చందాగా ప్రతి నెల వేతనం నుండి మినహాయించి వడ్డీ చెల్లిస్తున్న వారి వ్యక్తి గత ఖాతాల్లో నిల్వ ఉంచుతారని వారి ఖాతాలో జీపీఎఫ్ నిధులు ఉండడం లేదని, వెంటనే అట్టి నిధులను ఖాతాలలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎల్.భాస్కర్, జే.భద్రు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వానికి మద్యంపై ఉన్న శ్రద్ధ సాగు నీటి విడుదలలో లేదు

*కోదాడ టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం టెండర్లను పిలవడంలో ఉన్న శ్రద్ధ సాగు నీటిని విడుదల చేయడంలో లేదని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి ఓరుగంటి ప్రభాకర్ ఎద్దేవా చేశారు. శుక్రవారం స్థానిక ఎన్‌టిఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని రైతుల గోడును ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వర్షాకాలం సీజన్ ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నా నేటికీ సాగర్ ఎడమ కాలువ నీరు రైతాంగానికి అందించలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగా నికి సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తుండడంతో ఎన్నికల స్టంట్‌తో రుణమాఫీ ప్రకటన చేస్తుందని, రైతులు చేసిందేమీ లేదన్నారు. రుణమాఫీ ఏకకాలంలో రైతులకు రూ. 2 లక్షలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోదాడ నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్దిదారులకు ఎలాంటి మౌళిక సదుపాయాలు లేకుండా పంపిణీ చేశారని, ప్రభుత్వం వెంటనే లబ్దిదారులకు మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయకుండా విస్మరించారని, బిఆర్ఎస్ నేతలు గత ఎన్నికల హామీలు మర్చి అభివృద్ధి చేశారని ఆర్భాటం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్యం పడకేసిందని, గ్రామపంచాయితీల్లో నిధుల కొరతతో అనేక రకాల ఇబ్బందులు ఉన్నాయని, ప్రభుత్వం గ్రామాల్లో పారిశుద్యాన్ని గాలి



కొదిలేసిందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నంబూరి సూర్యం మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరోమారు మాయ మాటలతో అధికారంలోకి వచ్చేందుకు కెసిఆర్ పన్నాగాలు చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. దళిత బంధు పేరుతో ప్రజలను మోసగిస్తున్నారన్నారు. ఈ సమా వేశంలో దోసపాటి రాములు, చేపల శ్రీనివాస్, కొల్లు నరసయ్య, చిలు కూరు వైస్ ఎంపిపి జనపనేని కృష్ణారావు, శ్రీమన్నారాయణ, సాతులూరి గురవయ్య, సైదిరెడ్డి, సైదులు, జీవుల నాయక్, భాస్కర్, సైదులు, దుర్గారావు, పల్లపు నాగేశ్వరరావు, మైకు నాగులు, థామస్, నాగిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరద కాలువను నిర్మించి పంట పొలాలను కాపాడాలి

*కోదాడ రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త*

కోదాడ నుండి ఖమ్మం వరకు నూతనంగా నిర్మిస్తున్న బైపాస్ రోడ్డులో నిజాం కాలం నాటి నుండి రోడ్డు పక్కన ఉన్న వరద కాలువను పూర్తిగా పూడ్చివేయడం వలన రైతులందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమ్మర, బొజ్జగూడెం తండా గ్రామాల రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వెంకటరెడ్డికి వినతిపత్రం అందజేశారు. పై పొలాల నుండి వచ్చు సాగర్ నీరు, అధిక వర్షాలతో వచ్చే వర్షపు నీటితో దిగువన ఉన్న ప ంట పొలాలు పూర్తిగా నీటిలో మునిగిపోతున్నాయని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సుమారు 150 ఎకరాల్లో వేసిన వరి నాటు వరదకు కొట్టుకుపోయి రూ. 10 లక్షల వరకు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు.



తక్షణమే వరద కాలువను నిర్మించే విధంగా కాంట్రాక్టర్‌కు ఆదేశాలిచ్చి తమకు శాశ్వత పరిష్కారం చూపి న్యాయం చేయాలని వినతిపత్రంలో పేరొ ్కన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్, సామినేని నరేష్, జయప్రకాష్, బాలకృష్ణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్య కార్మికుల అరెస్టు

*మునగాల, ఆగస్టు 4 ప్రభాతవార్త*



సమస్యలు పరిష్కరించాలని పారిశుద్య కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 30వ రోజుకు చేరింది. శుక్రవారం మండల కేం ద్రమైన మునగాలలో పారిశుద్య కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. పాలకుర్తిలోని పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎ ్రబెల్లి దయాకర్‌రావు క్యాంపు ఆఫీస్‌ను ముట్టడిస్తారనే ఉద్దేశ్యంతో ముందు జాగ్రత్తగా అరెస్టు చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చల కూరి స్వరాజ్యం మాట్లాడుతూ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతి యుతంగా సమ్మె చేస్తున్న పారిశుద్య కార్మికులను అరెస్టు చేయడం అన్యాయ మన్నారు. కార్మికుల సమ్మెను అణచివేసేందుకు ప్రభుత్వం అరె స్టులు చేయిస్తుందన్నారు. కారి ్మకుల న్యాయమైన సమస్యలను పరిష్క రించాలని, అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, ఎల్. నాగార్జున, తిరపయ్య, వస్రాం, భిక్షం, వెంకన్న, విమల, రేణుక, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్య కార్మికుల అరెస్టు

*నడిగూడెం, ఆగస్టు 4 ప్రభాతవార్త*



సమస్యలు పరిష్కరించాలని పారిశుద్య కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 30వ రోజుకు చేరింది. శుక్రవారం మండల కేం ద్రమైన నడిగూడెంలో పారిశుద్య కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. పాలకుర్తిలోని పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎ ్రబెల్లి దయాకర్‌రావు క్యాంపు ఆఫీస్‌ను ముట్టడిస్తారనే ఉద్దేశ్యంతో ముందు జాగ్రత్తగా అరెస్టు చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్య నారాయణ, సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న మాట్లాడుతూ అరెస్టులకు పాల్ప డడం అన్యాయమన్నారు. కార్మికుల సమ్మెను అణచివేసేందుకు ప్రభు త్వం అరెస్టులు చేయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికుల మండల అధ ్యక్షుడు నాగరాజు, సుభాని, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, వెంకటమ్మ తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు హెల్మెట్లు, నోట్ బుక్స్ పంపిణీ

*నడిగూడెం, ఆగస్టు 4 ప్రభాతవార్త*

మండలంలోని రత్నవరం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు న్యాక్ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్న నేపధ్యంలో శుక్రవారం కార్మికులకు, తాపీ మేస్త్రీలకు హెల్మెట్లు, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రైనర్ కరుణసాగర్ మాట్లాడుతూ 15 రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ ఉద్దేశ్యాన్ని తెలియజేస్తూ అవగాహన కల్పించారు. భవనాల నిర్మాణంలో పాటించాల్సిన నైపుణ్యాలను తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, మండల బిజెపి ప్రధా న కార్యదర్శి మేకల నాగరాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



## సింగారంలో తల్లిపాల వారోత్సవాలు



*అనంతగిరి, ఆగస్టు 4 ప్రభాతవార్త*

మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-1లో శుక్రవారం తల్లిపాల వారోత్స వాలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టించాలన్నారు. ముర్రు పాలులో వ్యాధినిరోధక శక్తి అధికంగా ఉంటుందని, తల్లిపాలు అమృతమన్నారు. తల్లి పాలు తాగే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మంగ, అంగన్‌వాడీ టీచర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమా పథకానికి దరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, ఆగస్టు 4 ప్రభాతవార్త*

వ్యవసాయ శాఖ ఆరవ విడత రైతు భీమా పథకానికి ధరఖాస్తులు ఈ నెల 5లోపు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి రాజగోపాల్‌రావు తెలిపారు. కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకం వచ్చి, ఇంతకు ముందు ధరఖాస్తులు చేసుకోని రైతులు ప్రస్తుతం ధరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. పట్టాదార్ పాస్‌పుస్తకం ధరణిలో డిజిటల్ సంతకమై 18 జూన్, 2023 వరకు పాస్ పుస్తకాలు పొందిన రైతులు మాత్రమే రైతు భీమాకు ధరఖాస్తులు చేసుకునేందుకు అర్హులన్నారు. ధరఖాస్తు ఫారానికి ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, డిజిటల్ సంతకమైన పాస్ పుస్తకం జీరాక్స్ ప్రతులను జత చేసి ధరఖాస్తులు అందజేయాలన్నారు. 14 ఆగస్టు 1964 నుండి 14 ఆగస్టు 2005 సంవత్స రాల మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే పథకానికి అర్హులన్నారు. భీమా చేసుకునే రైతులు నేరుగా వ్యవసాయ విస్తరణాధికారులకు ధరఖాస్తులను అందజేయాలన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం



*కోదాడ రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త*

పశుసంవర్ధకశాఖ ఆధ్వర ్యంలో శుక్రవారం మండలంలోని రామ లక్షీ ్మపురం, చిమిర్యాల, తమ్మర గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు డాక్టర్ నాగేంద్రబాబు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి సోకినట్లయితే అధిక జ్వరంతో భాదపడుతూ ఉంటాయని, నాలుక మీద, నోటిలో పుండ్లు ఏర్పడి పశువులు వేత మేయడానికి ఇబ్బందులకు గురవుతాయన్నారు. సూడు గేదెలకు గర్భస్రావమై పాడి రైతులకు నష్టం కలుగజేస్తుందన్నారు. వ్యాధి నివారణకు పశు పోషకులు, పాడి రైతులు తమ పశువులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న టీకాలు వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది వెంకటేశ ్వరరావు, విఎల్‌వోలు అరుణ, ఖాన్, సాయికృష్ణ, శ్రీను, చిన్న, పాడి రైతులు అన్నెం సత్య నారాయణరెడ్డి, కొప్పుల నారాయణరెడ్డి, మీగడ వీరయ్య, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## తొలిమెట్టు విధానం అమలుపరుచాలి

*కురవి, ఆగస్టు04, ప్రభాతవార్త*

ఉపాధ్యాయుని ఉపాధ్యాయు లందరు పాఠశాలలో తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా 5+1 విధానాన్ని అమలు పరుచాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు సూచించారు. శుక్రవారం కురవి ప్రభుత్వ పాఠశాలలో గణితంపై ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో మాట్లాడుతూ.. ఐదురోజుల బోధన అనంతరం ఒకరోజు మదింపు జరుగాలన్నారు. ఎఫ్ఎల్ఎన్ మదింపు ద్వారా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి తిరిగి వారికి బోధన చేయడానికి మదింపు అవసరం అన్నారు. పాఠశాలలో ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటిస్తూ నిబద్ధతతో విద్యార్థులకు కృత్యాధార బోధన అందించాలన్నారు. గణితంలో పాల్గొన్న ఉపాధ్యాయులందరికి మాడ్యుల్స్ అందజేశారు. ఈ శిక్షణ శిభిరంలో ఎఎమ్ఒ మందుల శ్రీరాములు, మండల నోడల్ అధికారి జయసాగర్, గణితం శిక్షణ ఆర్‌పిలు ప్రవీణ్, రామకృష్ణ, ఉపాధ్యాయులు బాలు, గోవర్ధన్, రాంమూర్తి పాల్గొన్నారు.

## చాంబర్ ఆఫ్ కామర్స్ ద్వారా బాధితులకు సహాయం



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామానికి చెందిన గొర్రెల కాపరి సంకుల సత్యనారాయణ కుటుంబానికి శుక్రవారం అశ్వారావుపేట చాంబర్ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో చేయూత కల్పించారు. ప్రమాదవశాత్తు గురువారం విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో వారి ఇల్లు కాలిపోవడంతో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో దిక్కుతోచని స్థితిలో ఉన్న వారి పరిస్థితిని సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని చాంబర్ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో రూ.25 400ల నగదు మరియు స్టీల్ సామగ్రి, బట్టలు, బియ్యం, నిత్యావసర సరుకులు బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంక ప్రసాద్, సంకురాత్రి సతీష్, కంచర్ల సత్యనారాయణ, కాకి నర్సింహారావు, కోరుకొండ బుజ్జి, చిట్లూరి హరి, వెంకన్నబాబు, సంకా రవి, అరవింద్, వాగు మురళి, వేముల ప్రతాప్, మార్వాడి యూనియన్ గోపాల సింగ్, హమీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మడుగులో ద్విచక్రవాహనం లభ్యం



**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 4 ప్రభాతవార్త:**
పట్టణ సమీప పామాయిల్ కర్మాగార ప్రాంత వెనుకాల గల మడుగులో ద్విచక్రవాహనం ఉన్నట్లు శుక్రవారం కొందరు రైతులు గుర్తించారు. వాహనానికి సంబంధించిన ముందు భాగం కిందకు మునిగిపోయి ఉండగా వెనుక బాగం కొంత తేలుతూ కనబడటంతో రైతులకు పోలీస్‌లకు సమాచారం అందించారు. వాహనాన్ని బయటకు తీశారు. అయితే వాహనంతో పాటు ఎవరైనా పడిపోయారేమోనని ఆ మడుగులో గాలించారు. అనంతరం ఆ వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే వాహనాన్ని ఎవరైనా దొంగిలించి మడుగులో పడవేశారా లేక వాహనాన్ని ధ్వంసం చేసి పడవేశారా లేక ఇంకా ఏమైనా కారణాలు ఉన్నాయా అనేది తెలియాల్సి ఉంది.

## కేశప్పగూడెంలో సామూహిక సీమంతాలు



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కేశప్పగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సామూహిక సీమంతపు వేడుకను నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాలు నాల్గొవ రోజులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో గల గర్భవతులకు సాంప్రదాయ బద్ధంగా సీమంతాలు నిర్వహించారు. అనంతరం సూపర్‌వైజర్ వరలక్ష్మి తల్లిపాల విశిష్టత, కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహార ప్రాముఖ్యత గురించి తల్లులకు, గర్భవతులకు తెలియజేశారు. అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పరబ్రహ్మాచారి, హెల్త్ అసిస్టెంట్ గోపాలరావు, అంగన్‌వాడీ టీచర్‌లు లక్ష్మికుమారి, వెంకాయమ్మ, ముత్తమ్మ పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 04, ప్రభాతవార్త**
రాహుల్‌గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించటం చాలా ఆనందాన్ని ఇచ్చిందని శుక్రవారం మండల అధ్యక్షులువనమా గాంధీ అన్నారు. కోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ న్యాయం గెలిచిందని, బిజేపి ప్రభుత్వ కుట్రలు చిత్తయ్యాయని ఎద్దేవా చేశారు. కుట్ర పూరితంగా రాహుల్‌గాంధీ ఎం.పి పదవిపై అనర్హత వేటు వేయటం, అధికారిక నివాసాన్ని ఖాళీ చేయించటం లాంటి చర్యలు దుర్మార్గమైనవని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు పట్ల న్యాయవ్యవస్థపై ప్రజలలో మరలా విశ్వాసం పెరిగిందని, బిజేపి కుట్రలను ప్రజలు అర్ధం చేసుకుంటున్నారని,త్వరలోనే ఓటుతో తగిన బుద్ధి చెప్పబోతున్నారని, దేశం మొత్తం రాహుల్‌గాంధీకి అండగా ఉందన్నారు.

## అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన నాయకులు



**దమ్మపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్, జెసిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పరసా రాంబాబును దమ్మపేట మండల నాయకులు పలువురు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జిల్లా కలెక్టరేట్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరావు, బిసి జాతీయ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు రెడ్డిమల్ల వెంకటేశ్వరావు, నాయకులు అచ్యుతరావు, రాయల నాగేశ్వరావు, వాహబ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌ను కలిసిన టిడిపి నాయకులు



**దమ్మపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త:**
దమ్మపేట మండల తహశీల్దార్‌గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ముజాహిద్‌ను టిడిపి నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్‌ను కలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇంచార్జి కాట్రం స్వామిదొర, మండల నాయకులు ఆయనకు స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించారు. అనంతరం జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, పట్టాదార్ పాస్‌పుస్తకాలు రాక 1458/1, 273/1, 884/1 సర్వే నెంబర్‌లకు డ్రిప్ తెచ్చుకోవాలన్నా, మొక్కలు తెచ్చుకోవాలన్నా బ్యాంక్ లోన్‌లు తెచ్చుకోవాలన్నా రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. కావున పాస్‌పుస్తకాలు ఇచ్చే విదంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల అధ్యక్షులు వలీపాషా, నార్లపాటి శ్రీనివాసరావు, గడ్డిపాటి సత్యం, నాయుడు వీరాస్వామి, కట్టం ఎర్రప్ప, అంకోలు వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ శిక్షణను సందర్శించిన డిఆర్‌పి



**దమ్మపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పట్వారిగూడెం హైస్కూల్‌లో జరుగుతున్న తొలిమెట్టు కార్యక్రమంను జిల్లా డిఆర్‌పి టి శ్రీనివాసరావు సందర్శించి ఉపాధ్యాయులకు శిక్షణ కల్పించారు. మండల స్థాయిలోని ప్రాథమిక స్థాయి ఉపాద్యాయులకు తరగతి గదిలో వర్క్‌బుక్‌ను, టెస్ట్ బుక్‌ను ఉపయోగించే విధానంపై ఆయన ఉపాధ్యాయులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కీసరి లక్ష్మి, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి పి జగపతి, ఆర్‌పిలు ఆర్ కృష్ణారావు, మంజుశ్రీ, సిఆర్‌పిలు, ఎంఆర్‌సి సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి జనసేన సహాయం

**అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త:**



ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయాని బాధిత కుటుంబానికి జనసేన పార్టీ తరపున శుక్రవారం సహాయం చేశారు. గుర్రాలచెరువు గ్రామానికి చెందిన సంకుల సత్యంకి చెందిన పూరి గుడిసె విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోవడం జరిగింది. ఈ క్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జి డేగల రామచంద్రరావు ఆద్వర్యంలో నెలకు సరిపడ నిత్యావసర సరుకులు, కూరగాయలు, రూ.4వేల నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ వినోద్ కుమార్, కుమార స్వామి, బద్దిరెడ్డి రాజేష్, పాలడుగుల రమేష్, బాబీ, మౌళి పాల్గొన్నారు.




## మెచ్చా కృషితో రైతుబంధు జమ



**దమ్మపేటరూరల్,ఆగష్టు 4 ప్రభాతవార్త :**
రైతుబంధు నగదును జమ అయ్యేవిధంగా కృషి చేసిన శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, కెసిఆర్ చిత్రపటాలకు శుక్రవారం బిఆర్ఎస్ మండల నాయకులు పాలాభిషేకం చేశారు. మల్లారం రైతువేధిక వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో రైతులు, యువ రైతులు పాల్గొన్నారు. జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, వైస్ యంపిపి దారా మల్లికార్జునరావు ,ఉపసర్పంచ్ దారా యుగంధర్, లు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో రైతులక ఇచ్చిన వాగ్దానాలను అన్నింటిని ముఖ్య మంత్రి ద్వారా ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు నెరవేరుస్తున్నారన్నారు. పంటకాలం సమయలంలో పెట్టుబడికి అవసరమయ్యే విధంగా ఉంటాయనే ఉద్దేశ్యంతో రైతుబంధు నగదును జమచేసారని అన్నారు. . మరొక్కసారి ఈ రైతు ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేయాలంటే రైతులు వెన్నుదన్నుగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వరరావు,ఉత్తమరైతు అవార్డు గ్రహీత అంకత మహేశ్వరరావు, యార్లగడ్డ బాబు, షేక్ బుడే, చిన్నశెట్టి సత్యనారాయణ,అబ్దుల్ జిన్నా,పండూరి వీరబాబు, కౌలూరి నాగయ్య, తాళ్ళ సాయి,శేషాద్రి,నాగరాజు,రాంబాబు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మెంబర్‌గా శీమకుర్తి



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా స్థానిక ఆర్యవైశ్య నాయకులు శీమకుర్తి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు గాయన రాష్ట్ర మహాసభ చేతుల మీదుగా నియమాక పత్రాన్ని అందుకున్నారు. గతంలో ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు శీమకుర్తి పనిచేశారు. ఆయన ఎన్నిక పట్ల అశ్వారావుపేట మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొణిజర్ల ఉమామహేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కలకోటి లక్ష్మినారాయణ, వాసవిక్లబ్ అధ్యక్షులు శీమకుర్తి సుబ్బారావు, భోగవల్లి రాంబాబు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయన భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పాకలగూడెంలో పర్యటించిన జారె

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 4 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పాకల గూడెం గ్రామంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ శుక్రవారం పర్యటించారు. గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త అల్లం మహాలక్ష్మి అనారోగ్యంతో బాదపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జారె భౌతిక కాయాన్ని సందర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పల్లెల రామలక్ష్మయ్య, బొడ్డు సత్యనారాయణ, కోన రోశయ్య, వెంకట నారాయణ, డాబా ముత్యాలు, చంద్రం, కిషోర్, తరుణ్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బా పాలు వద్దు.... తల్లి పాలు ముద్దు...!

**కారేపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త :**
తల్లిపాలు ఎంతో శ్రేష్టకరమని తప్పనిసరిగా పిల్లల ఎదుగుదలకు ప్రాధాన్యత ఇవ్వాలని డబ్బాపాలు వినియోగించవద్దని అంగన్వాడీ టీచర్ల శాంతి అన్నారు. మండల పరిధిలోని వెంకట్యాతండా గ్రామ పంచాయితీలో గల గిద్దవారిగూడెం టూ అంగన్వాడీ టీచర్ జర్పుల శాంతి శుక్రవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గ్రామంలో గర్బిణీ స్త్రీలకు, బాలింతలకు, 24నెలల పిల్లల తల్లులకు గృహ సందర్శన ద్వారా ఇంటింటికి వెళ్ళి తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ శాంతి మాట్లాడుతూ... తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గ్రామంలో ఉన్న గర్బిణీలు, బాలింతలు, 24నెలలలోపు పిల్లల తల్లులకు గృహ సందర్శన ద్వారా పుట్టిన బిడ్డకు వీలైనంత త్వరగా ముర్రుపాలు



పట్టించాలని, 2సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు వారు తీసుకునే అదనపు ఆహార పదార్ధాల ప్రాముఖ్యతలను క్లుప్తంగా వివరించారు. పుట్టిన బిడ్డకు 6నెలల వరకు తల్లిపాలనే బిడ్కఉ పట్టించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లులకు వివరించారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి, బిడ్డకి అద్బుతమైన ఉపయోగాలు ఉంటాయని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యత



గురించి గర్బిణీలు, బాలింతలు, 2సంవత్సరాల లోపు పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉండం రాదా, అంగన్వాడీ టీచర్లు అన్నమ్మ, అంగన్వాడీ ఆయా సింగమ్మా, గర్బినీలు గాయత్రి, నవ్య, బాలింతలు స్వరూప, శిరీష, తల్లులు వాణి, నవిత, ఇందు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుద్ధ్యం పట్టించుకోని పంచాయతీలు

**- జ్వరాల బారిన పడుతున్న ప్రజలు- పంచాయితీలకు పడని బిల్లులు- అప్పుల పాలవుతున్న సర్పంచులు**

**కారేపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త :**
రూ. లక్షలు వ్యయం చేసి నిర్మాణం పూర్తి చేసుకున్న డంపింగ్ యార్డ్‌లు పలు పంచాయితీలలో నేడు అలంకారప్రాయాలుగా మారాయి. ఒకవైపు గ్రామ పంచాయితీ సిబ్బంది నిరవధిక సమ్మె మరోవైపు గ్రామ పంచాయితీలకు ప్రభుత్వం ప్రతినెల చెల్లించాల్సిన బిల్లులు జమ చేయడంలో జాప్యంతో పంచాయితీలకు నిదులు రావడంలేదని మేము అప్పుల పాలైయ్యామని సర్పంచులు పనులు చేయలేక ఆందోళన చెందుతున్న పరిస్థితి నేడు పంచాయితీలలో నెలకొన్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అబివృద్ధి కోసం చేసిన ఏర్పాట్లలో భాగంగా గ్రామాల వెలువల నిర్మించిన డంపింగ్ యార్డులు కారేపల్లి మండలంలోని కొన్ని గ్రామాలలో కేవలం అలంకార ప్రాయంగా మాత్రమే మారిపోయి ఉన్నాయి. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం హరితహారం మొక్కల సంరక్షణ కోసం గ్రామ పంచాయితీలకు విధిగా ట్రాక్టర్లు, ట్యాంకర్లను ప్రభుత్వం అందజేసింది. గ్రామ పాంచాయితీ నిబంధనల ప్రకారం ట్రాక్టర్ల ద్వారా రోజు గ్రామాలలోని చెత్తను డంపింగ్ యార్డుకు



చేరవేయవలసి ఉంటుంది. కానీ మండలంలోని కొన్ని గ్రామాలలో మాత్రం గ్రామ సర్పంచులు, ప్రజా ప్రతినిదుల నిర్లక్ష్యం మూలంగా పారివుద్ధ్య పడకేసి, గ్రామాల్లోని చెత్త ఎక్కడకక్కడ కుప్పలు కుప్పలుగా పేరుకుపోయింది. చెత్త ఎత్తడానికి ట్రాక్టర్లు రాకపోవడంతో గ్రామాల్లోని ప్రజలు తమ ఇండ్లలోని చెత్తను గ్రామ కూడలి వద్దనో, లేదా గ్రామ సమీపంలోని కాల్వలలోనో పోస్తున్నారు. ఈ విషయమై గ్రామ పంచాయితీల నిర్వహణలకు బిల్లులు రావడం లేదని, దాంతో పంచాయతీ ట్రాక్టర్లతో పనిచేయడం కష్టంగా ఉందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురిగిన కూరగాయలు, వృధాగా అయిన చికెన్ లాంటి వ్యర్ధాలను, చెత్త పదార్ధాలను గ్రామాలలో, గ్రామ సమీపంలోని ఇళ్ళ వద్ద పారవేస్తుండడంతో, వర్షం కురిసినప్పుడు అవి ముగిరిపోయి, సమీపంలో ఉన్న ఇళ్ళ వారికి దుర్వాసన రావడంతో పాటు, అక్కడ మురుగునీరు చేరడంతో అందులో దోమలు వంటి వ్యాధులను కలుగజేస్తున్నాయి. గ్రామాలలోని చెత్త చెదారాలను, వ్యర్ధాలను డంపింగ్ యార్డ్‌లో పడవేయాల్సిన పంచాయితీ ట్రాక్టర్లు, నిర్వహణ సరిగా లేక పని చేయకపోవడంతో గ్రామాలలో చెత్త పేరుకుంటూ పోతుంది. ఇది ఇలాగే కొనసాగితే రానున్న వర్షాకాలంలో సమస్య మరింత జటిలమై, గ్రామాలలోని ప్రజలు అనేక రోగాల బారిన పడే అవకాశం ఉంది. అలా జరగకుండా ఉండాలంటే గ్రామాలలోని చెత్తను, వ్యర్ధాలను ఏ రోజు కా రోజు గ్రామ పంచాయితీ ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించాల్సి ఉంటుందని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా ఉండాలంటే తాము శ్రద్ధగా పని చేయాలంటే అధికారులు ఇప్పటికైనా స్పందించి తమకు రావల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని సర్పంచులు కోరుతున్నారు.

## నిరుపేద మహిళలకు రూ.10వేలు ఆర్ధిక సహాయం



**వైరా,ఆగస్ట్04,ప్రభాతవార్త:**
సుందరయ్యనగర్‌కు చెందిన కొటేరు శివారెడ్డి, మాధవి దంపతుల మిత్రబృందం సహకారంతో ఖానాపురం గ్రామానికి చెందిన నిరుపేద మహిళ సారమ్మకు రూ.10వేలు ఆర్ధిక సహాయం అందజేశారు. కూలి పనులు చేసుకొని బ్రతికే నిరుపేద కుటుంబానికి చెందిన సారమ్మ భర్త ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో సారమ్మ కుటుంబ పోషణకు డబ్బులు చాలక ధాతల సహకారం కోసం ఎదురుచూస్తున్న సమాచారం తెలుసుకున్న కొటేరు శివారెడ్డి, మాధవి దంపతులు ధాతల సహకారంతో రూ.10వేలు ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ భర్త చనిపోయి ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్న సారమ్మ కుటుంబానికి మానవత్వంతో ధాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, కట్టా రమాకాంత్, నల్లమల శ్రీను, తాళ్ళూరి వెంకటేశ్వర్లు, ముదిగొండ హరిబాబు, సోమయాజుల కోటేశ్వరశర్మ, గంధం కృష్ణ, గుండ్ల గోపాలకృష్ణ, మిట్టపల్లి నాగభూషణం, గుండ్ల కళ్యాణి, గుండ్ల సాహితి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ట్రైసైకిల్ పంపిణీ


**వైరా,ఆగస్ట్04, ప్రభాతవార్త:**



లయన్స్‌క్లబ్ వైరా వారి ద్వారా ఎంతోమంది వికలాంగులకు వృద్ధాప్యంలో ఉన్నవారికి ట్రైసైకిల్‌లు అందిస్తున్నామని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. వైరా మండల తాటిపూడి గ్రామపంచాయతీనందు కొణతాలపల్లి సుబ్బారావు చేయూతతో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన వికలాంగులకు ట్రైసైకిల్ అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బట్టా పెద్దభద్రయ్య మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ వైరా వారు గతంలో కూడా పాఠశాలకు కాపా మురళీకృష్ణ, పంబూరు మధు, వనమా విశ్వేశ్వరరావు, వుంద్రు శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూరినత, వజినేపల్లి చక్రవర్తి సహకారంతో వివిధ రకాలుగా సహకరించినిందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, పంచాయతీ సెక్రటరీ వేణు, వార్డు మెంబర్, ఇమాం, మస్తాన్, పంచాయతీ సిబ్బంది సంఘి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## రహదారి మార్గంపై లోతైన గుంటలు



**కారేపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త :**
రహదారుల మార్గంపై లోతైన గుంటలు పడి ప్రమాదాలు జరుగుతున్న రహదారులు భవనాల శాఖ నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందనడానికి నిదర్శనం. ఈ రహదారి మార్గం ఇల్లందు ఖమ్మం రహదారి మాటల్లో గాంధీనగర్ కొమ్ముగూడెం ప్రధాన రహదారి మార్గంలో పలు ప్రాంతాల్లో గుంతలు పడి ప్రమాదకరంగా ఉంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆర్ అండ్ బి రోడ్డుపై డాంబర్ లేచిపోయి కంకర తేలి 2,3అడుగుల లోతులో గుంతలు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతి నిత్యం అనేక వాహనాలు రాకపోకలు బస్ సర్వీసులు తిరుగుతూ ఉంటాయి. ఈ మార్గం వద్ద ఎప్పుడు ఏ మ్రపాదం జరుగుతుందో అర్ధరం కాని పరిస్థితి నెలకొంది. ఇటీవల పలు ద్విచక్ర వాహనదారులు గాయాల పాలైన సంఘటనలు నిత్య కృత్యంగా మారాయి. ఇంత జరుగుతున్నా ఆర్ అండ్ బి అధికారులు “నిమ్మకు నిరేత్తినట్లు” వ్యవహరిస్తూ ప్రేక్షక పాత్ర వహిస్తున్నట్లుగా తెలస్తుంది. మార్గంలో చాల చోట్ల గుంతలు పడి ఉండడంతో వర్షం సమయంలో ఎక్కడ గుంత ఉందో...? ఎక్కడ రోడ్డు ఉందో...? తెలియన వాహనదారులు ఇబ్బందులు పడుతూ ప్రయాణం సాగిస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు ఇప్పటికైనా స్పందించి గాంధీనగర్ కొమ్ముగూడెం మధ్య ప్రధాన రహదరాఇపై ఏర్పడ్డ గుంతలను పూడ్చించి, మరమ్మత్తులు చేయించాలని వాహాదారులు కోరుతున్నారు.

## 5వ వార్డులో దోమల నివారణకు చర్యలు



**వైరా,ఆగస్ట్04,ప్రభాతవార్త:**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో శుక్రవారం ఆ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీతప్రసాద్ మున్సిపాల్ సిబ్బందితో కలిసి వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో నీరు నిల్వ ఉన్న ప్రాంతాల వద్దకు వెళ్ళి దోమలు అభివృద్ధి చెందకుండా ఉండేందుకు లార్వా బాల్స్‌ను నీటిలో వదిలారు. అనంతరం కౌన్సిలర్ సునీతప్రసాద్ మాట్లాడుతూ ఇళ్ళు చుట్టుప్రక్క ప్రాంతంలో ముఖ్యంగా ఈ కాలంలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని నీరు నిల్వ ఉండటం వలన దోమలు వృద్ధి చెందుతాయని, అలాంటి దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు లార్వా బాల్స్ నీటిలో వదలడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ లాల్‌మియా, ప్రభాకర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులు చేయడం సరియైనదికాదు

**గార్ల, ఆగష్టు4 ప్రభాతవార్త:**
సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యూలర్ చేయాలని తలపెట్టిన హైదరాబాద్‌లోని అసెంబ్లీని ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న సెకండ్ ఏఎన్ఎంలను శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేసి స్టేషన్‌లో నిర్భందించడం ప్రభుత్వ సరియైన చర్య కాదని సెకండ్ ఏఎన్ఎంలు జి.పార్వతి, ఎం. సునిత అన్నారు. కోవిడ్ విజృంభిస్తున్న తరుణంలో తమ ప్రాణాలను లెక్కచేయక వైద్యసేవలందించామని, మరికొంతమంది ప్రాణాలు కోల్పోయారని సూచించారు. గత 16సంవత్సరాలుగా సెకండ్ ఏఎన్ఎంలు కాంట్రాక్టు పద్దతిలోనే విధులను సక్రమంగా నిర్వర్తిస్తు ప్రజలకు సేవలందిస్తున్నామన్నారు. విఆర్ఏలు, ఆర్‌టిసి కార్మకులను రెగ్యూలర్ చేసిన ప్రభుత్వం సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యూలర్ చేయాలని కోరారు.

# పశువులకు వ్యాధి నిరోధక టీకాలు



కల్లూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని గ్రామాల్లో పశువులకు నట్టల నివారణ, గాలికుంటు వ్యాధి నివారణకు ఈ నెల 2 నుంచి 23వ తేదీ వరకు ఇంటింటికి వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నట్లు వైద్యాధికారిణి మమత తెలిపారు. మండలంలో 22 వేల పశువులు నల్లవి, 3500 పశువులు తెల్లవి వాటికి సుమారు 15 వేల మంది పశువుల పెంపకం దారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మండలంలో చెన్నూరు, కల్లూరు, పేరువంచ, కొర్లగూడెం, చంద్రుపట్ల, చిన్న కోరుకొండి, ఎర్రబోయినపల్లి, పెద్దకోరుకొండి, నారాయణపురం తదితర 31 గ్రామపంచాయితీల వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వైద్యాధికారిణి కోరారు. మండలంలో పాడిపశువుల పెంపకం దారులు, జీవాల పెంపకం దారులు వ్యాధి నిరోధక టీకాలు పశువులకు, జీవాలకు వేయించుకున్నట్లయితే పశువులకు పాల దిగుబడి తగ్గుతుందని, తద్వారా వ్యాధి ద్వారా మరణిస్తుందని, అదే విధంగా జీవాలకు కూడా వ్యాక్సిన్లు వేయించాలని కోరారు. పశువులకు జబ్బా వ్యాధి వస్తే రైతులు ఆర్థికంగా నష్టపోతారని గాలికుంటు వ్యాధి ద్వారా పశువులకు జ్వరం వస్తే రెండు మూడు నెలలు పడుతుందని, తగ్గటం కష్టంగా ఉంటుందని గాలికుంటు వ్యాధికి మందులు లేవని ముద్ద చర్మవ్యాధి రాకుండా చూసుకోవాలని వస్తే ఆ వ్యాధులన్నీ పశువులకు తగ్గవని ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని, అందువలన వ్యాధి నిరోధక టీకాలు పశువులకు వేయించాలని, పాడి, జీవాల పెంపకం దారులను ఆమె కోరారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఆయా గ్రామ పంచాయితీల యందు శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఆ శిబిరాలలో ఆయా తేదీలు వారిగి జరిగే కార్యక్రమాలలో పాల్గొని వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె వివరించారు.

## గంగారం బెటాలియన్ కమాండెంట్‌గా వెంకట రాములు

సత్తుపల్లి,ఆగస్టు 04,ప్రభాతవార్త:



సత్తుపల్లి మండల పరిధిలోని బి.గంగారం 15వ బెటాలియన్ కమాండెంట్‌గా పి. వెంకట రాములు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇబ్రహీంపట్నం 3వ బెటాలియన్ నుండి బదిలీపై ఇక్కడకు రావడం జరిగింది. ఈ సందర్భంగా కమాండెంట్ వెంకట రాములు ని అధికారులు సగర్వంగా ఆహ్వానించారు. 1991 బ్యాచ్‌కు చెందిన ఈయన ఇబ్రహీంపట్నంలోని 3వ బెటాలియన్ అధనపు కమాండెంట్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చారు. గంగారం 15వ బెటాలియన్‌లో ఇంతకు ముందు విధులు నిర్వహించిన సయ్యద్ జమీల్ బాషా అదిలాబాద్ 13వ బెటాలియన్‌కు బదిలీపై వెళ్లడం జరిగింది.

## సత్తుపల్లి ఎంపిడీవోగా జయరాం



సత్తుపల్లి,ఆగస్టు 04,ప్రభాతవార్త:

సత్తుపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా పనిచేస్తున్న సీహెచ్ సుభాషిణిని ఖమ్మం డీఆర్డీఓ ఆఫీస్‌కు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. సత్తుపల్లి ఎంపిడీవోగా ఈమె గత నాలుగేళ్లపైగా విధులు నిర్వహించి మండలంలో ప్రభుత్వ పథకాలైన అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలలో మంచి అధికారిణిగా పేరు తెచ్చుకున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈమెను బదిలీ చేశారు. ఈ స్థానంలో తిరుమలాయపాలెం మండల పరిషత్ అధికారిగా పని చేస్తున్న బి. జయరాం ను ఎంపిడీవోగా బదిలీ చేస్తూ ఆదేశించారు. ఈయన శుక్రవారం ఎంపిడీవోగా బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ అధికారి కృష్ణ, మరియు సిబ్బంది స్వాగతం పలికారు.

## తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

గార్ల, ఆగస్టు4 ప్రభాతవార్త:

పుట్టిన బిడ్డకు మొదట తల్లినుండి వచ్చే ముర్రుపాలు అందించాలని, దీంతో బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెంచడమే కాక తదుపరి నిత్య్ం బిడ్డకు తల్లి పాలే సంపూర్ణ ఆరోగ్యాన్ని ఎదుగుదలను అందిస్తుందని అంగన్‌వాడి సూపర్‌వైజర్ గోపమ్మ అన్నారు. శుక్రవారం పుల్లూరు సెక్టార్ 1, 2 సెంటర్ల ఆధ్వర్యంలో స్థానికంగా, సూర్యతండా, బొర్రెన్నక్రుతండా గ్రామాలలో తల్లిపాల వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పండ్లు, పాలు, పోషక పదార్థాలను తల్లిబిడ్డ ఆకృతిలో పేర్చి ప్రదర్శించి పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పదార్థాలను గర్భిణీలు, బాలింతలకు తప్పక అందించాలని అన్నారు. ప్రతియేటా ఆగస్టు నెల మొదటివారం రోజులు తల్లిపాల వారోత్స వాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తల్లినుండి వచ్చే పాలు బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెంచడమే కాక సంపూర్ణ ఆరోగ్యంగా తోడ్పడుతాయన్నారు.

## తల్లాడ తహశీల్దార్‌గా వి. రవికుమార్





తల్లాడ, ఆగస్టు 04, ప్రభాతవార్త

తల్లాడ తహశీల్దార్‌గా వి. రవికుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా చండ్రుగొండ నుండి కల్లూరుకు బదిలీ కాగా కలెక్టర్ ఆదేశాలతో తల్లాడ తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శ్రీలత పదోన్నతిపై సిద్ధిపేట బదిలీ కాగా డిప్యూటేషన్‌పై ఖమ్మండి డిఎస్వోగా నియమితులు కాగా పౌరసరఫరాల శాఖ కమీషనర్ పద్మజను డిఎస్వోగా నియమించగా ఆమె శుక్రవారం ఖమ్మంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రవికుమార్‌ను రెవెన్యూ సిబ్బంది బొకేలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందితో మండలంలోని పరిస్థితిపై ఆరా తీసినట్లు తెలిసింది. సాయంత్రం టీఆర్ఎస్ నాయకులు దూపాటి భద్రరాజు, ఎక్కిరాల సుదర్శన్‌లు నూతన తహశీల్దార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## దేశెట్టి ప్రజల మనిషిగా గుర్తింపు

### -ఆయన మరణం పార్టీకి తీరని లోటు: గోవర్ధన్



మహబూబాబాద్ రూరల్, ఆగస్టు04, ప్రభాతవార్త

దేశెట్టి ప్రజల మనిషిగా ఈ ప్రాంతంలో గుర్తింపు పొందారని ఆయన జీవితం ప్రజలకు అంకితమని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గోవర్ధన్, రాయల చంద్రశేఖర్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్యాల గ్రామంలో దేశెట్టి రాంచంద్రయ్య సంస్మరణ సభకు వారు హాజరై మాట్లాడుతూ.. అనేక ఏండ్లుగా బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కొసం నిరంతరం శ్రమించాడన్నారు. పార్టీలో సాధారణ కార్యకర్త నుండి క్రియాశీల నాయకునిగా ఎదిగాడన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఆ ఆపద వచ్చినా నేనున్నాననే భరోసా కల్పించిన నాయకుడన్నారు. సౌమ్యునిగా, మృదుస్వభావిగా మెలిగిన రాంచంద్రయ్య నేడు మన మధ్యలో లేకపోవడం అత్యంత బాధాకరం అన్నారు. ప్రజల కోసం అనేక పోరాటాలు నిర్వహించి ప్రజల మనిషిగా నిలిచాడన్నారు. ఆయన చివరి శ్వాస వరకు పార్టీకోసం అనునిత్యం పనిచేసిన మహానాయకుడని కొనియాడారు. రాంచంద్రయ్య కుటుంబానికి పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని అన్నారు. ఆయన ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ సంస్మరణ సభలో ఆవునూరి మధు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, గౌని ఐలయ్య, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షురాలు అనురాధ, కమాండర్ గోపన్న, బూర్క వెంకటయ్య, సిపిఐయం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు ధనమ్మ, ప్రవీణ్‌కుమార్, రమ, జ్యోతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన న్యూడెమోక్రసీ నాయకులు దేశెట్టి రాంచంద్రయ్య కుటుంబాన్ని శుక్రవారం ఎంపి మాలోతు కవిత నాయకులతో కలసి పరామర్శించి ఓదార్చారు.




## పెనుబల్లి తహశీల్దార్‌గా రాజేంద్రకుమార్

పెనుబల్లి, ఆగస్టు 04, ప్రభాతవార్త





పెనుబల్లి తహశీల్దార్‌గా ఏ. రాజేంద్రకుమార్ బదిలీపై వచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో ల్యాండ్ ఎక్విజేషన్ తహశీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఏ. రాజేంద్రకుమార్ పెనుబల్లి తహశీల్దార్‌గా శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. అదే విధంగా పెనుబల్లి ఎంపిడిఓగా కె. మహాలక్ష్మి బదిలీ కాగా ఆమె స్థానంలో ముదిగొండలో ఎంపిడిఓగా విధులు నిర్వర్తిస్తున్న డి. శ్రీనివాసరావు ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయటంలో నిత్యం అందుబాటులో ఉంటామని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తల్లాడ, ఆగస్టు 04, ప్రభాతవార్త

ఇండస్ట్రీయల్ ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా తల్లాడ, అన్నారుగూడెం, గోపాలపేట పరిశ్రమలకు శనివారం ఉదయం గం. 9.00ల నుండి మధ్యాహ్నం గం. 2.00ల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అంతరాయానికి ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి అన్నదానం



తల్లాడ, ఆగస్టు 04, ప్రభాతవార్త

గ్రామ పంచాయితీ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం గ్రామపంచాయితీ సిబ్బంది వంద మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. వెదురు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్. శ్రీహరి, ఉపాధ్యక్షులు డి. కృష్ణ, ప్రధాన కార్యదర్శి బి. కృష్ణారెడ్డి, జి. రామకృష్ణ, వెంకటేశ్వర్లు, సత్యం, నర్సింహారావు, శంకర్, విజయ, మల్లిక, లక్ష్మి, మురళి, డి. బాబు, బాబూరావు, ఇ.పిచ్చయ్య, డి. వెంకటేశ్వర్లు, భిక్షం, షేక్ ఖాసీం, షేక్ నాగుల్‌మీరా పాల్గొన్నారు.

## బిసి వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ



కల్లూరు, ఆగస్టు 04, ప్రభాతవార్త

కల్లూరులోని బిసి వసతి గృహంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి ఆదేశాల మేరకు డివిజనల్ అధికారి డి. నరసయ్య తనిఖీ చేశారు. పరిసరాలు పరిశుభ్రత, మరుగుదొడ్ల పరిశీలన, రికార్డుల నిర్వహణ, మెనూ పరిశీలన, ఏకరూప దుస్తులు అందించిన విధానం, విద్యార్థుల హాజరు శాతం తదితర రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టండి




*నేలకొండపల్లి, ఆగస్టు 4 (ప్రభాతవార్త):*

ప్రభుత్వ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం ౦ గ్రామ స్థాయి సోషల్ మీడియా ముఖ్య కార్యకర్తల సమావేశంలో గుడవర్తి మాట్లాడుతూ సోషల్ మీడియాను వేదికగా చేసుకుని గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని ఆయన చెప్పారు. సమస్యల పట్ల ప్రజలను చైతన్యవంతులు చేయాలన్నారు. అవసరమైతే సమస్యల పరిష్కారానికి పెద్దఎత్తున ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేపట్టాలని ఆయన చెప్పారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల భవితవ్యాన్ని తేల్చడంలో సోషల్ మీడియా కీలక భూమిక పోషిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ప్రక్కదారి పట్టిస్తోన్నాయని ఆయన ఆరోపించారు. ఎన్నికల లబ్ధికోసం రాజకీయ పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, సీనియర్ నాయకుడు ఏటుకూరి రామారావు, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి నాయకులు మారుతి కొండలరావు, శీలం అప్పారావు, వివిధ గ్రామాల సోషల్ మీడియా బాధ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



*నేలకొండపల్లి, ఆగస్టు 4 (ప్రభాతవార్త):*

విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సతీమణి విజయమ్మ వెల్లడించారు. కందాళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గువ్వలగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలలోని విద్యార్థులకు ప్లేట్లు, గ్లాస్‌లను పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సతీమణి విజయమ్మ, కుమార్తె దీప్తి, మనవడు ప్రియాన్ష్‌బాబు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, నేలకొండపల్లి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కొండా కనకప్రసాదు, బొలికొండ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్ట్‌టైమ్ స్వీపర్‌ల సమస్యలు పరిష్కరించండి

*నేలకొండపల్లి, ఆగస్టు 4 (ప్రభాతవార్త):*



తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల పార్ట్‌టైమ్ స్వీపర్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గుండెపొంగు మల్లేష్, నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వ పార్ట్‌టైమ్ స్వీపర్‌ల సమ్మె శుక్రవారం నాటికి 40 రోజులకు చేరింది. ఈ సమ్మె శిబిరాన్ని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గుండెపొంగు మల్లేష్, నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు సందర్శించి తమ మద్దతును సంఘీభావంను తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల స్వీపర్‌ల సంఘం జిల్లా నాయకుడు షేక్.ఇమామ్‌ఖాదర్, మండల నాయకులు బొడ్డు రాములు, మోత్కూరి గోవర్ధన్‌చారీ, బాబు, తోట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



*కామేపల్లి, ఆగస్టు 4 (ప్రభాతవార్త):*

కామేపల్లి రైతు వేదిక వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, అభిమానులు, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్లు శుక్రవారం పాలాభిషేకం చేశారు. రైతుల రుణాలను మాఫీ చేయడాన్ని హర్షిస్తూ ఆనందోత్సాహంతో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంతోటిఅచ్చయ్య, ఎంపిపి బానోత్ సునీతరాందాస్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు మాట్లాడుతూ రైతు పక్షపాతి కేసీఆర్ మూడోవ సారి కూడా ముఖ్యమంత్రి కావాలని కోరారు. కెసిఆర్ హయాంలో రాష్ట్రంలో రైతు ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. రైతు ప్రభుత్వాన్ని మరల ఆశీర్వదించడానికి అందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తలింగాల కోటమైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, మండల నాయకులు కీసర విష్ణువర్ధన్‌రెడ్డి, కేలోత్ భాస్కర్‌నాయక్, మూడు కృష్ణ ప్రసాద్, వడియాల కృష్ణారెడ్డి, ఆడెపు బిక్షపతి, ఊట్కూర్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొనకంచి శంకర్‌రావు, తాటిపల్లి నర్సింహారావు, అజ్మీర రామదాసు, కన్నమాల రాంబాబు, అజ్మీర రాజునాయక్, షేక్ నాగుల్‌మీరా, పుచ్చకాయల బాబు, కోటయ్య, వెంకన్న, జి.బాషా, బానోతు రవి, భీమా, జి.కిషన్, రాము, కుమార్, శ్రీను, ఏనూటి రామనర్సయ్య, సంపత్, అశోక్, గండమాల చందర్‌రావు, అజ్మీరా కుమార్, హేమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను సత్వరమే ప్రకటించాలి

*కామేపల్లి, ఆగస్టు 4 (ప్రభాతవార్త) :*



ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను ప్రభుత్వం సత్వరమే ప్రకటించాలని పిఆర్‌టియు మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పి.రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్వహించిన సంఘ సమావేశంలో వారు ప్రసంగించారు. తెలంగాణ శాసన సభ ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందే ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించి ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. 2018 నుండి బదిలీలు, 2015 నుండి పదోన్నతులు లేక పోవడంతో ఉపాధ్యాయులు తీవ్ర అన్యాయానికి ఆవేదనకు గురి అవుతున్నరని అన్నారు. అదే విధంగా స్పెషల్ టీచర్స్‌కు నేషనల్ ఇంక్రిమెంట్స్, 2016లో వేసవిలో మధ్యాహ్న భోజన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు, సీపీఎస్‌ను రద్దు చేయుట, నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులు మెడికల్ బిల్లులు, జీపీఎఫ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. పీఆర్సీ గడువు ముగిసినందున వెంటనే పిఆర్‌సి కమిటీ వేసి మధ్యంతర భృతి (ఐఆర్)ను ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పొట్ల నాగేశ్వరరావు, కె.వెంకటేశ్వర్లు, ఎ. నాగిరెడ్డి, జి.రమణ, మురళీధర్‌రెడ్డి, గంగ, సునీత, జయవాణి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలే పిల్లలకు పునాది

*మరిపెడ, ఆగస్టు04, (ప్రభాతవార్త*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సమర్థవంతంగా నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు నేర్పే విద్య వారి భవిష్యత్తుకు పునాది లాంటిదని మరిపెడ సిడిపివో శిరీష అన్నారు. శుక్రవారం నీలికుర్తి సెక్టార్ పరిధిలోని గిరిపురం రైతువేదికలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. డబ్బాపాలు వద్దు.. తల్లిపాలు ముద్దు అని తల్లిపాల ప్రయోజనాలపై గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని సూచించారు. మహిళ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని ప్రభుత్వం అగన్వాడి కేంద్రాల ద్వారా బాలింత, గర్భిణీ స్త్రీలు, పిల్లలకు మంచి పౌష్టికాహారం అందిస్తుందన్నారు. అనంతరం గర్భిణీలు శృతి, శైలజలకు శ్రీమంతం, చిన్నారి సుధీక్షకు అక్షరాభ్యాసం, ప్రీస్కూల్ పిల్లలకు వర్క్‌బుక్స్, కథల కార్డ్స్, చిన్నారులకు మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడి టీచర్లు ముఖ్య అతిధులను శాలువాలతో సత్కరించారు.




## నూతన ఎంపీడీవోగా వీడీవి అశోక్‌కుమార్

*ముదిగొండ, ఆగస్టు 4, (ప్రభాతవార్త) :*



ముదిగొండ ఎంపీడీవోగా కొనసాగిన శ్రీనివాసరావు బదిలీ వెళ్ళడంతో నూతన ఎంపీడీవోగా వీడీవీ అశోక్ కుమార్‌ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



*ముదిగొండ, ఆగస్టు 4, (ప్రభాతవార్త) :*

సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్క రైతు గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయే విధంగా రైతు సంక్షేమ పథకాలు అమలు చేశాడని జిల్లా బీఆర్ఎస్ నాయకులు పచ్చ సీతారామయ్య అన్నారు. మండలంలోని బాణాపురం గ్రామం శుక్రవారం రైతు రుణమాఫీపై హర్షం వ్యక్తం చేస్తూ గ్రామంలో ఉన్న రైతులందరూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మరికంటి రాంబాబు, ఇస్మాయిల్, నాగుల్‌మీరా, సత్తిబాబు, నెల్లూరు నర్సింహారావు, నెల్లూరు వెంకట్, తేజావత్ శ్రీరాములు, శివ, తోట వెంకటరావు, శిల్ప బ్రహ్మం, యర్ర రాము, పోట్ల మధుసూదన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

*ముదిగొండ, ఆగస్టు 4, (ప్రభాతవార్త) :*

ముదిగొండ మండల పరిధిలోని ఇండస్ట్రీయల్ ఫీడర్ మూడులో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది. కావున పారిశ్రామిక వినియోగదారులు సహకరించాలని ముదిగొండ విద్యుత్ శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ,ఏఐసీసీ ఇన్‌చార్జీలను జడ్పీటీసీ



*కామేపల్లి, ఆగస్టు 4 (ప్రభాతవార్త):*

ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ ఇన్‌చార్జీలను లను కామేపల్లి జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలో ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ థాకర్, ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి, తెలంగాణ ఎలక్షన్ ఇన్‌చార్జీలు పీసీ విష్ణునాథ్, మన్సూర్‌అలీఖాన్, ఏఐసీసీ సెక్రటరీ వంశీచంద్‌రెడ్డిలను కలిసి ఇల్లందు నియోజకవర్గ నాయకులు, జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్‌నాయక్ తన ప్రొఫైల్, బయోడెటాలను వారికి అందజేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గం నుండి తనకు పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో జడ్పీటీసీగా గెలిచి అధికార పార్టీ నుండి ఎన్ని ఒత్తిళ్ల ప్రలోభాలు వచ్చినా పార్టీ మారకుండా పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉన్నానని ఇల్లందు నియోజకవర్గంలోని ఆదివాసీ గిరిజన తెగల అభ్యున్నతికి, యువతను సరైన మార్గంలో నడిపించడానికి, అభివృద్ధిలో వెకనబడిన ఇల్లందు ప్రాంత సమస్యలను బయటి ప్రపంచానికి తెలిపే అవకాశం కల్పించాలని కోరారు.

# సింగరేణి రెండో దశ 240 మెగావాట్ల సోలార్ ప్లాంట్లకు వచ్చే నెలలో టెండర్లు

- 8 ఏరియాల్లో ప్లాంట్ల నిర్మాణం
- అక్టోబర్ నుంచి నిర్మాణాలు ప్రారంభించాలి
- సింగరేణి సీఎండీ శ్రీధర్



కొత్తగూడెం, ఆగస్టు 4 – ప్రభాతవార్త: సోలార్ విద్యుత్ ఉత్పాదన రంగంలో విజయవంతంగా ముందుకు పోతున్న సింగరేణి సంస్థ రెండవ దశలో 240 మెగావాట్ల సామర్థ్యంతో ఎనిమిది ఏరియాల్లో ప్లాంట్లు నెలకొల్పడానికి రంగం సిద్ధం చేస్తోంది. సింగరేణి వ్యాప్తంగా 8 ఏరియాల్లో చేపట్టనున్న సోలార్ ప్లాంట్లకు సంబంధించిన విధివిధానాలను ఖరారు చేసి వచ్చే నెలలో టెండర్లు పిలవాలని అక్టోబర్ నెల నుంచి నిర్మాణాలు ప్రారంభించాలని సీఎండీ శ్రీధర్ సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో శుక్రవారం నాడు నిర్వహించిన విద్యుత్ సమీక్ష సమావేశంలో ఆయన రెండవ దశ సోలార్ ప్లాంట్ల నిర్మాణంపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. మొదటి దశ 300 మెగావాట్ల ప్లాంట్లలో ఇంకా మిగిలిన 76 మెగావాట్ల సామర్థ్యం ఉన్న ప్లాంట్లను అక్టోబర్ కల్లా పూరినత చేయాలని ఆదేశిస్తూ రెండవ దశలో చేపట్టనున్న 240 మెగావాట్ల ప్లాంట్లను వచ్చే ఏడాది అక్టోబర్ కల్లా నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించుకోవాలని అన్నారు. తద్వారా మొత్తం 540 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పాదనతో కంపెనీని నెట్ జీరో కార్బన్ ఎమిషన్ కంపెనీగా నిలపడానికి ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డైరెక్టర్ సత్యనారాయణరావుతో పాటు చీఫ్ టెక్నికల్ కన్సల్టెంట్ సంజయ్‌కుమార్ సుర్, థర్మల్ విద్యుత్ కేంద్రం జనరల్ మేనేజర్ బసివి రెడ్డి, చీఫ్ ఓఅండ్ఎం జీఎస్ సింగ్, జీఎం సోలార్ జానకీరాం, చీఫ్ ఆఫ్ పవర్ విశ్వనాథరాజు, జీఎం సివిల్ సూర్యనారాయణ, ఏజీఎం సివిల్ కేఎస్ఎన్ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

- మణుగూరు ఏరియా సేఫ్టీ అధికారి జె.వెంకటరమణ



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 4 : ప్రతిఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మణుగూరు ఏరియా సేఫ్టీ అధికారి జె.వెంకటరమణ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా ప్రధాన చెక్‌పోస్టు వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించి హెల్మెట్ ధరించకుండా వెళుతున్న ద్విచక్ర వాహనదారులను గుర్తించి హెల్మెట్ ధరించవలసిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సోంపల్లి గ్రామంలో ర్యాపిడ్ ఫీవర్ సర్వే

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : బూర్గంపహాడ్ మండలంలోని సోంపల్లి గ్రామంలో మోరంపల్లి బంజర పీహెచ్‌సీ వైద్యసిబ్బంది 4 బృందాలుగా ఏర్పడి 20 మంది కలిసి ఇంటింటి సర్వే, ర్యాపిడ్ ఫీవర్ సర్వే కార్యక్రమం పంచాయతీ సిబ్బందితో కలిసి సర్వే చేశారు. డా.ఎం.లక్ష్మీసాహితీ ఆధ్వర్యంలో ఇంటింటా సర్వే, యాంటి లార్వాల్ కార్యక్రమం ఫ్రైడే డ్రైడే, అలాగే ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యశిబిరం నందు 51 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జ్వరపీడితుల నుండి రక్తపూతలు సేకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరాంజనేయులు, డాక్టర్ మాట్లాడుతూ .. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. దోమ తెరల వాడకం అలాగే పనికి రాని వస్తువులను ఇంటికి దూరంగా ఉండడం, నీరు నిల్వ లేకుండా చూడడం, ఫ్రైడే డ్రైడే పాటించడం లాంటివి చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీవో జీతు, హెచ్ఎస్ బీవీవీ రమణమూర్తి హెచ్‌వీ సదాలదేవి, సీహెచ్‌వో ఎం.సత్యవతి, సర్పంచ్‌లు, సెక్రటరి, హెచ్(ఎం)ఎస్, ఏఎన్ఎంలు, ఆశాలు, పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

- నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దు
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



కొత్తగూడెం క్రైం, ఆగస్టు 4 – ప్రభాతవార్త: ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్‌వినీత్ ఆదేశించారు. కొత్తగూడెం, భద్రాచలం పట్టణ ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బందితో ఎస్పీ శుక్రవారం తన కార్యాలయంలో సమావేశమయ్యారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చూడాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదని అన్నారు. నిత్యం రోడ్డు ప్రమాదాల బారిన పడి ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని, కొంత మంది విగత జీవులుగా మారి కుటుంబాలు రోడ్డున పడుతున్నారని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై నిత్యం వాహన తనిఖీలు చేపట్టి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఎక్కువసార్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ పట్టుబడిన వారి లైసెన్సులను రద్దు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ రెహమాన్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్, భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.





## మిషన్ ఇంద్ర ధనస్సును పకడ్బందీగా చేపట్టాలి

ప్రాణాంతక వ్యాధుల నుండి గర్భిణులు, చిన్నారులను కాపాడేందుకు టీకాలు :

జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం, ఆగస్టు 4, ప్రభాతవార్త : మిషన్ ఇంద్ర ధనుస్సు సూక్ష్మ ప్రణాళిక కార్యాచరణను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం పేర్కొన్నారు. ఐడీఓసీలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో మిషన్ ఇంద్ర ధనస్సు కార్యక్రమ అమలుపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాతాశిశు సంరక్షణలో భాగంగా ప్రాణాంతక వ్యాధుల నుండి గర్భిణీలు, చిన్నారులను కాపాడేందుకు టీకాలు వేసే కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 0-5 సంవత్సరాల పిల్లలు 11480 మంది ఉన్నట్లు ఆయన అన్నారు. పట్టణ ప్రాంతాల్లో 285, గ్రామీణ ప్రాంతాల్లో 1432 మొత్తంగా 1717 మంది డ్రాప్ అవుట్ పిల్లలు, గర్భిణీలు ఉన్నట్లు ఆయన తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో 61, గ్రామీణ ప్రాంతాల్లో 476 సెషన్స్ చేపట్టి, మిషన్ ఇంద్రధనస్సు అమలు చేయనున్నట్లు ఆయన అన్నారు. లక్ష్యం మేరకు ప్రతి ఒక్కటి టీకాలు అందేట్లు చర్యలు తీసుకోవాలని సంచార జాతులు, పరిశ్రమల్లో పనిచేసే వలస కార్మికులకు టీకాలు వేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మీజిల్స్, రూబెల్లాను దేశం నుండి పారద్రోలడానికి రోడ్ మ్యాప్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా॥ బి మాలతి, జడ్పీ సీఈవో అప్పారావు జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి జ్యోతి, ప్రాజెక్టు అధికారులు డా॥ ప్రమీల, డా॥ సైదులు, సర్వేలెన్స్ వైద్యాధికారి డా॥ ప్రశాంత్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజేపీ అంటించిన మత చిచ్చులో మణిపూర్ తగలబడుతుంది

-మణిపూర్ సీఎం వెంటనే భర్తరఫ్ చేయాలని

సీపీఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : బిజేపీ అంటించిన మత చిచ్చులో మణిపూర్ తగలబడుతోందని మణిపూర్ ముఖ్యమంత్రి వెంటనే బర్తరఫ్ చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని కోరుతూ సీపీఎం 11వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో అశోక్‌నగర్, కొత్త కాలనీలోని మహిళలు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ .. ఆర్.ఎస్.ఎస్, బిజేపీ అండదండలతోనే మణిపూర్ రాష్ట్రంలో మారణకాండ జరుగుతుందని, ఆదివాసీ మహిళలపై హింస జరిగిందని ఆరోపించారు. బిజేపీ తన రాజకీయ స్వార్థం కోసం అంటించిన మత చిచ్చులో మణిపూర్ తగలబడుతుందని అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో తెగల మధ్య వచ్చిన అసమానతలను రాజకీయంగా లబ్ది పొందడం కోసం బిజేపీ ఫలితంగానే రాష్ట్రం రావణాకాష్టంగా మారిందని విమర్శించారు. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ బిజేపీ అధికారంలో ఉన్నదని,మణిపూర్ రాష్ట్రం శాంతి, భద్రతలను అదుపు చేయలేని ముఖ్యమంత్రి బిహిరాన్ సింగ్‌ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బిజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో మహిళలపై దాడులు పెరిగాయని, స్థానిక మహిళా నాయకులు సీహెచ్ రమణ, చంద్రలీల, గోవర్ధన ఝన్సీలు అన్నారు. ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేయడం అత్యంత హేయమైన చర్య అని, అంతర్జాతీయ సమాజం ముందు దేశం తలదించుకునే చర్య అని అన్నారు. భారత రాష్ట్రపతి మహిళ అయ్యి ఉండి కనీసం సంఘటన పట్ల నోరు మెదపకపోవడం శోచనీయమని అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుశీల, హైమావతి, జానకమ్మ, కన్నమ్మ, సాంబ, సరోజిని, రమణ, కళావతి, అనంత, స్వామి, చాట్ల శ్రీనివాస్, మునీశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.